RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 120 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శుక్రవారం,అక్టోబర్,31,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 120 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Friday,October,31,2025 | PAGES : 8 RS : 4 /- |



## అమెరికా-చైనా మధ్య.. కీలక ఒప్పందం

### వాణిజ్య యుద్ధానికి తెర!

- అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలకు తాత్కాలిక విరామం
- చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటన


ఢిల్లీ, అక్టోబరు 30: కొంతకాలంగా వాణిజ్య యుద్ధంతో అట్టుడుకుతున్న ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య గురువారం జరిగిన సమావేశం ఫలప్రదమైంది. ఈ భేటీ అమెరికా-చైనా సంబంధాలలో ఒక 'అద్భుతమైన కొత్త ఆరంభం' అని ట్రంప్ అభివర్ణించారు. చర్చల అనంతరం చైనాపై సుంకాలను 10 శాతం తగ్గిస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. దీంతో పాటు పలు కీలక వాణిజ్య ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించారు. అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ "ఇది ఒక అద్భుతమైన సమావేశం. ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నాం అని తెలిపారు.



## 80 లక్షల మెట్రిక్ టన్నుల.. ధాన్యం కొనుగోలు లక్ష్యం

- కల్లాల్లో, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యాన్ని గోదాములకు తరలించాలి
- అవసరమైతే ఫంక్షన్ హాళ్లలో ధాన్యం నిల్వ చేయండి
- తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేయండి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**రాష్ట్రంలో ఈసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు తగినట్లుగా పౌరసరఫరాల విభాగం కట్టుదిట్టంగా చర్య లు చేపట్టాలని చెప్పారు. వర్షంతో చాలా చోట్ల ధాన్యం తడిసిపోయిందని, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోవటం రైతులు నష్టపోవటం ఆందోళన కలిగించిందని అన్నారు. కల్లాల్లో, ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే దగ్గర్లోని గోదాములు, మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. మిల్లుల, గోదాములు అందుబాటులో లేని చోట దగ్గర లో ఉన్న ఫంక్షన్ హాళ్లలో నిల్వ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికో ఇన్చార్జీ అధికారిని నియమించాలని, ఇప్పుడున్న ఇన్చార్జీలు నిర్లక్ష్యంగా ఉంటే వెంటనే వేరే వాళ్లను నియమించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతీ ఐకేపీ సెంటర్ నుంచి ఏరోజుకారోజు సాయంత్రం రిపోర్టు తెప్పించుకోవా లని, రిపోర్ట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించే అధికారు లపై తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను అప్రమ త్తం చేశారు. అధికారులు, ఉద్యోగుల సెలవులు రద్దు చేసి అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించేలా, ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్లను ఆదేశిం చారు. వర్షాలకు ధాన్యం తడవకుండా తగినన్ని టార్పా లిన్లు అందుబాటులో ఉంచాలి. విధానపరమైన నిర్ణయాలు అవసరమైతే వెంటనే సివిల్ సప్లయిస్ కమిషనర్, సీఎస్ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.



## మహారాష్ట్రలో మంటల్లో కాలిపోయిన బస్సు

### 12 మంది ప్రాణాలను కాపాడిన డ్రైవర్

- సమృద్ధి హైవేపై ప్రైవేట్ లగ్జరీ బస్సులో అగ్నిప్రమాదం
- బస్సులోని 12 మంది ప్రయాణికులు సురక్షితం

**ముంబై, అక్టోబరు 30:** మహారాష్ట్రలోని సమృద్ధి హైవేపై పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. 12 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ లగ్జరీ బస్సులో తెల్లవారు జామున మంటలు చెలరేగాయి. అయితే, డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రయాణికులందరి ప్రాణాలను కాపాడారు. ముంబై నుంచి జాల్నాకు వెళ్తున్న ఈ బస్సులో డ్రైవర్, అసిస్టెంట్‌తో పాటు 12 మంది ప్రయాణికులు ఉన్నారు.గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో నాగ్‌పూర్ లేన్‌పై వెళ్తుండగా బస్సులో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీన్ని వెంటనే గమనించిన డ్రైవర్ హుస్సేన్ సయ్యద్ అప్రమత్తమై బస్సును రోడ్డు పక్కన నిలిపివేశాడు. వెంటనే ప్రయాణికులందరినీ కిందకు దించడంతో వారంతా సురక్షితంగా బయటపడ్డారు. చూస్తుండగానే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది.



## అజారుద్దీన్‌కు మంత్రి పదవిపై.. ఈసీకి ఫిర్యాదు చేసిన బీజేపీ నేతలు

హైదరాబాద్,తెలంగాణ దిశ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో మహమ్మద్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడాన్ని బీజేపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ మేరకు బీజేపీ ఎలక్షన్ కమిషన్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ మర్రి శశిధర్ రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి శంకర్ తదిత రులు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డినికలిసి మంత్రి వర్గ విస్తరణకు అనుమతి ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తోం దని వారు ఆరోపించారు. ఒక వర్గం ఓట్ల కోసమే హడావుడిగా మంత్రివర్గవిస్తరణచేపట్టారని విమర్శించారు. అజారుద్దీన్ గతం లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేశారనిగుర్తు చేశారు. మంత్రివర్గ విస్తరణను నిలిపివేయాలని కోరారు.




## తన రాజకీయ జీవితంపై బురదజల్లే యత్నం

## పార్టీ మారుతున్నారంటూ దుష్ప్రచారం

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసహనం

*యాదాద్రి భువనగిరి, తెలంగాణ దిశ :* తాను పార్టీ మారుతు న్నట్టు వస్తున్న వార్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖండించారు. రాజకీయంగా తాను ఏదైనా నిర్ణయం తీసుకోవాలను కున్న ప్పుడు ఆయనే ప్రెస్ మీట్ పెట్టి చెబుతాను అంటూ క్లారిటీ ఇచ్చారు. పార్టీ మార్పు అంటూ తప్పుడు ప్రచారాల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురు వారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని లక్కారం, చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని చెరువులను పరిశీలించి గంగ పూజను నిర్వహించారు.

## జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి

### కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్...



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం ద్వారానే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరులగ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందనిఆయన అన్నారు. ఈ మేరకు ఆయన వరుస ట్వీట్లు చేశారు.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కకుండా చిత్తుగా ఓడించాలని కేటీఆర్ ప్రజ లకు పిలుపునిచ్చారు. అలాంటి ఓటమి రుచి చూస్తేనే అధికార పార్టీకి భయం పట్టుకుంటుందని, అప్పుడే పెండింగ్‌లో ఉన్న హామీల అమలుపై దృష్టి పెడుతుందని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

అధికారంలోకి వచ్చినరెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయి వాస్తవాలు అర్థమవుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 'ఆపదమొక్కులు' మొక్కుతోందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ పరువు కాపాడుకోవడం కోసమే రకరకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు.



## యోగి మార్క్ ప్రచారంలో.. కమలం

**హైదరాబాద్,అక్టోబరు 30,తెలంగాణ దిశ :** తెలంగాణలో యోగిఆదిత్యనాథ్ మార్క్ ప్రచారం:. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ గేర్ మార్చింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రచారంలో దూకుడు పెంచింది. అందులో భాగంగాయూపీసీఎం యోగి ఆదిత్యనాథ్ మార్క్ ప్రచారాన్ని తెలంగాణలోనూ చేపట్టి ప్రజలకు చేరువవ్వాలని ప్లాన్ చేసి.. దాన్ని ఇంప్లిమెంట్ చేసింది. ఈ ప్రచారంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లంతా పాల్గొన్నారు. పోలింగ్ బూత్ డివిజన్లను 78 శక్తి కేంద్రాలుగా విభజించుకుంది బీజేపీ.ఒక్కో శక్తి కేంద్రంలో 6 నుంచి 8 పోలింగ్ బూత్ లు ఉన్నాయి. ఏ పోలింగ్ బూత్ లో ఎవరు ప్రచారంలో పాల్గొనాలనే అంశంపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం జాబితా సిద్ధం చేయగా.. దాని ప్రకారం క్యాంపెయిన్ చేశారు. తెలంగాణలో కార్పెట్ బాంబింగ్ :. గతంలో ఎన్నడూ లేనివిధంగా జూబ్లీహిల్స్ బైపోల్ లో కమల దళం కొత్త తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాజకీయాల్లో మొదటిసారిగా కార్పెట్ బాంబింగ్ కా ర్యక్రమం నిర్వహించింది. కుండపోత వర్షానికి క్లౌబ్ బరెస్ట్ అన్నట్లు రాజకీయాల్లో ఒక్కసారిగా అలాంటి ప్రభావంతమైన ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడాన్ని కార్పెట్ బాంబింగ్ అంటారట. ఇది ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రాచుర్యంలో ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో ఇదే మొదటిసారి అని బీజేపీ నేతలు చెబుతున్నారు.



## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### పంట నష్టపోయిన ప్రాంతాల్లో మంత్రి పొన్నం పర్యటన

**సిద్దిపేట,అక్టోబరు 30,తెలంగాణ దిశ :** సిద్ది పేట జిల్లా కోహెడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పర్యటించారు. పోరెడ్డిపల్లి గ్రామంలో భారీ వర్షం కారణంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. వరదలతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పంట నష్టంతో ఆవేదన చెందుతున్న రైతులతో మాట్లాడారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని. పూర్తిగా జలమయం అయిందని తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టుకుపోయిందని అన్నారు. వర్షాలకు రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయని చెప్పారు.

# జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం తథ్యం

## - బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి







**జూబ్లీహిల్స్, అక్టోబర్ 30, (తెలంగాణ దిశ) :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా మాగంటి సునీత గోపీనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బిఆర్ఎస్ నేతలు బొరబండ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ లోని క్లస్టర్ - 2 బూత్ నెంబర్ 333, 322 పరిధిలోని స్వరాజ్ నగర్, బంజారా నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల లో కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. కానీ గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పాలన ప్రజలు చిదరించు కుంటున్నారని అన్నారు. రాబోయే ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ స్థానిక బిఆర్ఎస్ బూత్ కమిటీ మెంబర్లు, కార్తీక్, ఎండి. జానీమియా, యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు కుతాడి సురేష్, పల్లెపాటి రవికుమార్, దండాబోయిన బాలరాజు, గాజుల నవీన్, మోతే మనోహర్, కరుణాకర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నాయకులు ఎండి. అల్లావుద్దీన్, రాజేష్, ఆషామ్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాచుపల్లి ఫ్లైఓవర్ వద్ద వర్షపు నీటి గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30, (తెలంగాణ దిశ) :** గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు బాచుపల్లి ఫ్లైఓవర్ వద్ద పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిండి పోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. దీంతో గురువారం మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు వర్షానికి ఏర్పడిన గుంతలను పూర్తిగా మూసి వేయించి వర్షపు నీరును పూర్తిగా తొలగింపజేసి ఆ గుంతలలో రాయి పౌడర్, సన్న కంకర, సిమెంట్ తో కూడిన మిశ్రమాలతో గుంతలను పూడ్చి వేశారు. అనంతరం బుల్డోజర్ ను తెప్పించి ఫ్లైఓవర్ వద్ద ఇరువైపులా రోడ్డు గట్టిపడేలాగా అటు ఇటు తిప్పించి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా రోడ్డు పనులు పూర్తి చేశారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లో ఫ్లైఓవర్ పనులు మొదలు పెట్టిన నాటి నుండి పలుమార్లు ఫ్లైఓవర్ ఇరువైపులా రోడ్లు వర్షాల ధాటికి చెదిరిపోతూ తరచూ వాహన చోదకులకు ఇబ్బందిగా పరిణమించింది. దీంతో వర్షం పడిన ప్రతిసారి మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు ఫ్లైఓవర్ ఇరువైపులా రోడ్డును ఎప్పటికప్పుడు గుంతలను పొడుస్తూ అందులో సిమెంటు, కంకర, రాయి పౌడర్ మిశ్రమాలను కల్పించి ఆ గుంతలను పూడ్చి వేశారు. ఫ్లై ఓవర్ పనులు త్వరగా పూర్తి అయితే ఇరువైపులా పటిష్టమైన రోడ్డును ఒకేసారి ఏర్పాటు చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. మొదట ఫ్లైఓవర్ పనులు పూర్తి అయిన అనంతరం ఫ్లై ఓవర్ కు రెండువైపులా రోడ్డును అభివృద్ధి పరచనున్నట్లు సమాచారం.

# సీఆర్ నాయుడుకు టీడబ్ల్యూజేఎఫ్ నివాళులు..,

## - ముగిసిన అంత్యక్రియలు



**సంగారెడ్డి, అక్టోబర్ 30, (తెలంగాణ దిశ) :**అనారోగ్యంతో మరణించిన సీనియర్ పాత్రికేయులు చెరుకూరి రంగయ్య నాయుడు అలియాస్ సీఆర్ నాయుడు భౌతిక కాయానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ తరపున నివాళులర్పించారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్ గురువారం పటాన్ చెరు భీరంగూడలోని సిఆర్ నాయుడు నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సీఆర్ నాయుడు భార్య ఝాన్సీలక్ష్మి, కూతురు హిమబిందు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. శ్రీనివాస్ తో పాటు ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా నాయకులు సంజీవ్ కుమార్ కూడా నివాళులర్పించారు. ఇదిలా ఉండగా పలువురు జర్నలిస్టులు సీఆర్ నాయుడు బౌతిక కాయానికి నివాళులర్పించారు. మధ్యాహ్నం ఆయన అంత్యక్రియలు పూర్తయ్యాయి.


# కోటి దీపోత్సవ పూజకు ఆహ్వానం





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30, (తెలంగాణ దిశ) :**ప్రగతి నగర్ బతుకమ్మ ఘాట్ లో శ్రీ శుభంకరీ దేవస్థానం (పీఠం) ఆధ్వర్యంలో నవంబర్ 6 నుండి 10వ తేదీ వరకు నిర్వహించనున్న కోటి దీపోత్సవం వేడుకలకు హాజరుకావాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కు నిర్వాహకులు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి దివ్య ఆశీస్సులతో శ్రీ శుభంకారీ దేవస్థానం (పీఠం) ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం నవంబర్ 6 నుండి పదవ తేదీ వరకు నిర్వహిస్తామని, ప్రతి రోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ధార్మిక ప్రవచనాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆహ్వాన కమిటీ ఎస్వీ సి ఇన్ ఫ్రా డెవలపర్స్ దుగ్గిరాల యజ్ఞ, ఆలేటి శ్రీనివాసరావు, దిలీప్ కుమార్ శర్మ శ్రీ శుభంకరీ దేవస్థానం (పీఠం) వ్యవస్థాపకులు పలువురు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారని నిర్వహణ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రముఖ బిల్డర్ స్వర్గీయ పొలిశెట్టి బాబురావుకు ఘనంగా నివాళులు



**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 30, (తెలంగాణ దిశ) :**
ఏఎస్ రావునగర్ కు చెందిన ప్రముఖ బిల్డర్, క్రాంతి బిల్డర్స్ ప్రొప్రైటర్ పోలిశెట్టిబాబురావు దశదినకర్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు బాబురావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భాను ప్రసాద్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి, నాయకులు బండారి నీలం రెడ్డి, దామోదర్ రావు, పోలిశెట్టి శ్రీనివాస్, పోలిశెట్టి రవి, పోలిశెట్టి కళ్యాణ్, మధు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

# నిజాంపేట్ ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాల కూల్చివేత







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30, (తెలంగాణ దిశ) :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు బస్తీలలో గల ప్రభుత్వ స్థలాలలో వెలిసిన కబ్జాలను గురువారం బాచుపల్లి రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. తహసిల్దార్ వాణి రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు భానుచందర్, మల్లేశ్వరరావు వారి సిబ్బంది ప్రభుత్వ స్థలంలో వెలిసిన నిర్మాణాలను తొలగించారు. సర్వేనెంబర్ 290, 292 రాజీవ్ గాంధీ నగర్ బాచుపల్లి లో నాలుగు గదులు, ఆరు బేస్మెంట్లను, ఒక కాంపౌండ్ వాల్ ను జెసిబి సహాయంతో అక్రమ కట్టడాలను తొలగించారు. అలాగే సర్వేనెంబర్ 191 సైదప్ప బస్తీలో ఇటీవల నూతనంగా నిర్మించిన రెండు గదులను కూడా రెవెన్యూ సిబ్బంది నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఇన్ స్పెక్టర్ భానుచందర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో ఎంతటి వారైనా కబ్జాలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీస్ కేసులు కూడా నమోదు చేస్తామని కబ్జాదారులను హెచ్చరించారు.

# బిఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కావాలి

## - బోరబండ డివిజన్ ఇంచార్జీ, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్






**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30, (తెలంగాణ దిశ) :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బోరబండ డివిజన్ ఇంచార్జీ, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాగంటి సునీత కుమార్తెలు దీక్షిత, అక్షితలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని బాబా సైలానీ నగర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బిఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి "చెయ్యి" చూపించిందని అన్నారు. నవంబర్ 11న జరిగనున్న ఎన్నికల్లో మన బ్రతుకులకుభరోసా నిచ్చిన బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వనెంబర్ పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం : జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 30, (తెలంగాణ దిశ):** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఎజెండాగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని టిపిసిసి రాష్ట్రప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జీ వి. జగదీశ్వర్ గౌడ్ కోరారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డలో మంత్రి జూపల్లి కృష్ణ రావు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డ ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఏఎస్ రావునగర్ లో 2కె రన్




సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జన్మదిన వార్షికోత్సవం ఏక్తా దివస్ సందర్భంగా శుక్రవారం కుషాయిగూడ పోలీసుల ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు 2కె రన్ నిర్వహిస్తున్నట్లు కుషాయిగూడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి భారతీయ క్రీడాకారిణినందిని అగసర ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్ రావునగర్ లోని రాధిక చౌరస్తా నుంచినేరేడ్ మెట్ చౌరస్తా వరకు నిర్వహించ తలపెట్టిన యూనిటీ రన్ ను విజయవంతం చేయాలని కోరారు. ఆసక్తిగల వారందరూ టీ- షర్టు, లోయర్, షూస్ ధరించి హాజరు కావాలని కోరారు.

(కుషాయిగూడ, తెలంగాణ దిశ)

# నాగారం చండీశ్వర్ నగర్ కాలనీలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



నాగారం మున్సిపల్ పరిధి చండీశ్వర్ నగర్ కాలనీలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశావారీగా అన్ని కాలనీలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కందాడి శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథ్ యాదవ్, బద్రు నాయక్, రాజు యాదవ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

– (నాగారం, తెలంగాణ దిశ)

# సత్యనారాయణ రావు మృతి పట్ల భూపేష్ సాగర్ సంతాపం



తెలంగాణ మాజీ మంత్రి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతి పట్ల బిసి సంక్షేమ సంఘం గ్రేటర్హైదరాబాద్ అధ్యక్షులు నీరడి భూపేష్ సాగర్ సంతాపం వ్యక్తం చేసారు. హైదరాబాద్ కోకాపేట్ లోని వారి నివాసం లో గురువారం సత్యనారాయణ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భూపేష్ సాగర్ మాట్లాడుతూ సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించారు.

– (హైదరాబాద్, తెలంగాణ దిశ)

# సంపాదకీయం

## పాకిస్తాన్ 4 ముక్కలేనా?

అఫ్ఘానిస్థాన్ హెచ్చరికలు, గాజా వివాదం, బలూచిస్థాన్‌లో తిరుగుబాటు, ఆర్థికంగా కుదేలు కావడం వంటి వాటితో ప్రస్తుతం పాకిస్థాన్ తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయింది. నలువైపులా సవాళ్లతో సతమతమవుతున్న పాక్ భవిష్యత్తుపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అఫ్ఘానిస్థాన్ నుంచి వస్తున్న హెచ్చరికలు ఒక వైపు, మరోవైపు గాజా ఒప్పందానికి మద్దతు పలకడంపై సొంత దేశంలోనే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలు పాక్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పాక్‌లో వేర్పాటువాద ఉద్యమాలు పెరుగుతున్నాయా? అన్న సందేహాలు వస్తున్నాయి. ఈ పరిస్థితులకు తోడు, "పక్కలో బల్లెం"లా మారిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ రోజుకో దాడితో పాకిస్థాన్‌ను చావుదెబ్బ కొడుతోంది. బలూచిస్థాన్‌లో నిరంతరం కొనసాగుతున్న ఈ తిరుగుబాటు దేశ భద్రతకు పెను సవాలుగా మారింది. అంతేకాకుండా, పాకిస్థాన్ సొంత గడ్డపైనే అనేక ప్రాంతాలలో వేర్పాటువాద ఉద్యమాలు ఇబ్బడిముబ్బడిగా నడుస్తున్నాయి. కిస్తాన్ లోని పలు కీలక నగరాల్లో ప్రస్తుతం తీవ్ర హింస చెలరేగుతోంది. గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ఒఖ సంస్థ చేపట్టిన భారీ ర్యాలీ హింసాత్మకంగా మారింది. ఆందోళనకారులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతూ పోలీసుల పైకి రాళ్లు రువ్వారు. లాహోర్, ఇస్లామాబాద్, పెషావర్, క్వెట్టాతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా, ఇస్లామాబాద్‌లోని అమెరికా ఎంబసీని ముట్టడించేందుకు నిరసనకారులు ప్రయత్నించగా, పోలీసులు వారిని సమర్థవంతంగా అడ్డుకున్నారు. లాహోర్ నగరంలో పోలీసుల కాల్పుల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. అఫ్గనిస్తాన్ తూర్పు కునార్ ప్రావిన్స్‌లోని డ్యూరాండ్ లైన్ వెంబడి, పక్టియా, దక్షిణ హెల్మండ్ వెంబడి ఉన్న పాకిస్తాన్ సైనిక పోస్టులపై దాడులు జరిగాయని తాలిబాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపిందితాలిబాన్ దళాలు తేలిక నుంచి భారీ ఆయుధాలతో దాడి చేశాయని, ఇది ఇరుపక్షాల మధ్య తీవ్రమైన పోరాటానికి దారితీసిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.అఫ్గనిస్తాన్ నుంచి జరిగిన దాడులను పాకిస్తాన్ సైనిక వర్గాలు కూడా ధృవీకరించాయి. బలూచిస్థాన్ లోని అంగూర్ అడ్డా, బజౌర్, కుర్రం, దిర్, చిత్రల్, బారామ్ చాహ్ వంటి ప్రదేశాలపై ఎలాంటి కవ్వింపులు లేకపోయినా తాలిబాన్ దళాలు కాల్పులు జరిపాయని తెలిపాయి.సరిహద్దుకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న పాకిస్తాన్ లోని కుర్రం జిల్లాకు చెందిన ఒక పోలీసు అధికారి మాట్లాడుతూ, ఇరువైపులా భారీ ఆయుధాలతో కాల్పులు జరుగుతున్నాయని, ఇప్పటిదాకా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని చెప్పారు.పాక్‌కు బలూచ్ ఆర్మీ మరింత తలనొప్పులు తెస్తోంది. పాకిస్తాన్ చేతుల్లో నుంచి బలూచిస్తాన్ జారిపోతోంది. ఃఒం వరుస దాడులతో పాక్ ఆర్మీ బెంబేలెత్తిపోతోంది. గత కొన్ని రోజులుగా బలూచిస్తాన్‌లో నాన్‌స్టాప్ వార్ జరుగుతోంది. పాక్ సైన్యాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తరుముతోంది. బలూచిస్తాన్‌లో పలు చోట్ల పాక్ ఆర్మీపై ఃఒం దాడులు చేస్తోంది. పాక్ పోలీస్ స్టేషన్లను స్వాధీనం చేసుకుని, హైవేలను నిర్బంధించింది. పాకిస్తాన్ పోలీసులను ఖైదు చేసింది. పాక్ ఆర్మీ ఇన్‌ఫార్మర్లను ఃఒం ఫైటర్లు అదుపులోకి తీసుకుంటున్నారు. పాక్ బలగాలపై ఎక్కడికక్కడ దాడులు చేస్తున్నారు. బాంబులతో పాక్ ఆర్మీ వాహనాలను పేల్చివేస్తున్నారు.కోటిన్నర జనాభా ఉన్న బెలూచిస్తాన్.. పాకిస్తాన్‌లోని అతిపెద్ద ప్రాంతం. బొగ్గు. బంగారం లాంటి ఖరీదైన ఖనిజ నిక్షేపాలతో పాటు సహజవాయు నిల్వలు అపారంగా ఉన్నా.. తమకు ప్రయోజనాలు దక్కడం లేదనేది స్థానికుల వాదన. పైగా.. పాకిస్తాన్ ప్రభుత్వం తమపై రాజకీయంగా కక్ష తీర్చుకుంటోందన్న ఆవేదన. వీళ్ల కడుపుమంట నుంచి పుట్టిందే బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. బీఎల్ఏ. పాకిస్తాన్ నుంచి విడదీసి బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలన్న డిమాండ్‌తో పాతికేళ్ల కింద ఏర్పాటైన వేర్పాటువాద సంస్థ. పాకిస్తాన్-ఇరాన్ మధ్య విభజించిన ఇరానియన్ జాతి సమూహం. బలూచ్-నివాస ప్రావిన్సులు కేంద్ర ప్రభుత్వాలకు నిరంతరం ఇబ్బందులకు కారణమవుతున్నాయి. సాయుధ స్వాతంత్ర్య ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.పుట్టింది ఆఫ్ఘన్ నగరం కాందహార్‌లో.. నలుగురితో మొదలై ఇప్పుడు 600 మంది సాయుధులతో మిలిటెంట్ ఆర్గనైజేషన్‌గా ఎదిగింది. మొదట్లో ఆఫ్ఘన్ నుంచే ఎటాకింగ్ షురూచేసేది. తర్వాత పాకిస్తాన్ లోపలికి జొరబడి బెలూచ్ నడిగడ్డ మీద నుంచే సవాల్ విసురుతోంది. ఇప్పుడు పాకిస్తాన్ మిలిటరీకి సమఉజ్జీగా మారి.. ఆ దేశ పాలకుల కంట్లో నలుసుగా మారింది. పాకిస్తాన్ ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల్లో అత్యంత కీలకమైంది బెలూచ్ తిరుగుబాటు బెడద. "పాకిస్తాన్ ఒక వికృతమైన భావజాలమున్న న్యూక్లియర్ కంట్రీ.. ఐసిస్ లాంటి గ్లోబల్ టెర్రరిస్ట్ నెట్‌వర్క్‌కు పాలు పోసి పెంచుతోంది.. ఈ మొత్తం ప్రోగ్రామ్ ఐఎస్ఐ కనుసన్నల్లోనే డిజైనౌతోంది.. మేమైతే సైలెంట్‌గా చూస్తూ కూర్చునేవాళ్లం కాదు? 51 చోట్ల 71 సార్లు దాడులు చేశాం.. ఇప్పుడే సినిమా ఐపోలేదు.." అని పాకిస్తాన్ ఒరిజినల్ షేప్‌ను ప్రపంచానికి చాటి చెబుతోంది బెలూచ్ లిబరేషన్ ఆర్మీ.ఈ పరిణామాలన్నీ గమనిస్తుంటే, పాకిస్థాన్ త్వరలో అనేక ముక్కలుగా విడిపోనుందా అనే ప్రశ్నలు బలపడుతున్నాయి. తీవ్ర ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరత, పెరుగుతున్న ఉగ్రవాదం, వేర్పాటువాద ఉద్యమాలు పాకిస్థాన్ సమగ్రతను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఈ సవాళ్లను పాకిస్థాన్ ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుందో, భవిష్యత్తులో ఈ దేశం ఏ దిశగా పయనిస్తుందో?

# గంజాయిని పట్టిస్తున్న డ్రోన్స్..



**అదిలాబాద్,తెలంగాణ దిశ :**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండల పరిధిలో గంజాయి సాగు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలో ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ డ్రోన్ సహాయంతో పంట భూములపై పర్యవేక్షణ నిర్వహించారు. డ్రోన్ సర్వే ద్వారా గంజాయి మొక్కలు సాగు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, సంబంధిత మండల పోలీస్ అధికారులు, ఎక్సైజ్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకుని వెంటనే నిర్మూలన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ క్రమంలో కెరిమెరి మండలంలోని నారాయణగూడా గ్రామం, అంతపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాథోడ్ బాలాజీ అనే వ్యక్తి వ్యవసాయ పొలంలో పత్తి, కంది పంటల మధ్యలో అంతరపంటగా గంజాయి సాగు చేశాడు. గాలింపు చర్యల్లో భాగంగా మొత్తం 51 గంజాయి మొక్కలు గుర్తించారు. ఆ మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ మాట్లాడుతూ.. గంజాయి సాగు, రవాణా, అమ్మకం, వినియోగం చట్టపరంగా తీవ్ర నేరం అని, ఈ అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయనీ, గత జూన్ 2025 నుండి ఇప్పటికి ఆసిఫాబాద్ సబ్ డివిజన్ లో 51 కేసులు కాగా, 560 మొక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రజలు స్వయంగా ఈ నేరాలకు దూరంగా ఉండి, గంజాయి సాగు జరుగుతున్న సమాచారాన్ని వెంటనే డయల్ 100 లేదా 8712670551 నంబర్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి మరియు తగిన పారితోషికం అందించబడుతుందని ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ పేర్కొన్నారు.

గంజాయి రవాణా, సరఫరా, అమ్మకం లేదా మొక్కల పెంపకం జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా అణచివేయడమే లక్ష్యంగా పోలీసులు నిరంతర పర్యవేక్షణ చర్యలను కొనసాగిస్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు. గ్రామాల పరిధిలో డ్రోన్ సర్వేలు, స్థానిక పోలీస్ బృందాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కెరమెరి ఎస్సై మధుకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 14 వరకు గాలికుంటు వ్యాధి ఎఫ్ ఎం డీ టీకా కార్యక్రమం

## మహదేవపూర్ మండలంలో నెలరోజుల పాటు ఉచిత గాలికుంటు టీకా కార్యక్రమం



**జయశంకర్‌భూపాలపల్లి,తెలంగాణ దిశ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమం నవంబర్ 14, 2025 వరకు కొనసాగ నుంది. ఈ కార్యక్రమం జాతీయ జంతు వ్యాధి నియంత్రణ కార్యక్ర మం లో భాగంగా అమలవుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మహాదేవపూ ర్ మండలానికి సుమారు 12 వేల డోసులు సరఫరా చేయబడ్డాయి. ఈ కార్యక్రమ నిర్వహణకి మండలం మొత్తం మీద మూడు టీంలు ఏర్పాటు చేసి వ్యాధి నివారణ టీకాలు వివిధ గ్రామాలలో చేయబ డతాయి. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. బి. రాజబాపు పర్యవేక్షణలో కార్యక్రమం జరుగుతుంది.

గాలికుంటు వ్యాధి చాలా వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి. ఇది పశువుల పాల ఉత్పత్తి, ప్రజనన సామర్థ్యం తగ్గించడమే కాకుండా రైతులకు ఆర్థిక నష్టాలు కలిగిస్తుంది. ప్రతి ఆరు నెలలకు టీకా వేయించడం ద్వారా దీన్ని నివారించవచ్చు. ప్రతి రైతు తన పశువులకు టీకా వేయించి పశు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఎఫ్ ఎం డీ టీకా ఉచితం, సురక్షితం మరియు శాశ్వత నివారణ మార్గం. మనందరం కలిసి మహదేవపూర్ మండలాన్ని పాదముఖ వ్యాధి రహిత మండలంగా మార్చుకుందాం ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మన్ కోట రాజబాపు సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. బి. రాజబాపు పర్యవేక్షణలో రైతులకు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, మరియు టీకా ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం ఘనంగా కల్పించారు. చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. పశువుల ఆరోగ్యం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం. ప్రతి రైతు తన పశువులకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను నివారించి, ఉత్పత్తి పెంచుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా శ్రీ కోట రాజబాపు గారు మాట్లాడుతూ, " లిప్రభుత్వం పశు ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంది. పశువుల ఉత్పత్తి సామర్థ్యం పెంచడం, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి టీకా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడుతున్నాయి. అందరూ సక్రమంగా పాల్గొనాలి అన్నారు. పశు ఆరోగ్యం అంటే రైతు ఆర్థిక ఆరోగ్యం. సమయానికి టీకా వేయించడమే వ్యాధిని ఎదుర్కొనే ఉత్తమ ఆయుధం. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకా అవకాశాన్ని ప్రతి రైతు ఉపయోగించుకోవాలి అని పిలుపునిచ్చారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా 185 ఎద్దులు, ఆవులకి మరియు 65 గేదెలకు ఈ వ్యాక్సిన్ వేయడం జరిగింది. శాఖ సిబ్బంది గోపాలమిత్రాలు, మైత్రి మరియు వివిధ గ్రామాల పాడి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ లో రాణిస్తున్న "ఆనంది"..!




**కమాన్ పూర్,తెలంగాణ దిశ :**ఒడిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లోని కళింగ స్టేడియంలో నిర్వహించిన 40వ నేషనల్ జూనియర్ ఛాంపియ న్షిప్ అండర్ -16 విభాగంలో నల్లవెల్లి ఆనంది మూడోవ స్థానంలో నిలిచి బ్రౌంజ్ మెడల్ సాధించింది. కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ కు చెందిన నల్లవెల్లి శంకర్ - భారతిల రెండొవ కుమార్తె ఆనంది గుండారం గ్రామంలో గల కమాన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మిడియేట్ మొదటి సంవత్సరం చదువుతుంది. అథ్లెటిక్స్ లో గత కొన్నేండ్లుగా రానిస్తూ.. మెడల్స్ సాధిస్తూ.. ముందుకు సాగుతుంది. తాజాగా భువనేశ్వర్ లో మరోమారు అథ్లెటిక్స్ లో రానించి మెడల్ సాధించడం పట్ల లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ఆనంద్ కోచ్ సుబ్బారావు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సారంగపాణి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ లు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆనంది పాల్గొంటున్న టోర్నిల్లో ప్రతిభతో మెడల్స్ సాధించడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. ఇంకా ఇలా అవార్డులు అందుకోవాలని, పుట్టిన ఊరుకు రాష్ట్రానికి, దేశానికి కూడా పేరు తీసుక వచ్చే తెచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## అక్కపాక గణేష్ కుటుంబాన్ని పరామర్శించిన...

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్




**మంథని,తెలంగాణ దిశ :**మంథని మండలం ధర్మారం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు అక్కపాక గణేష్ ఇటీవల మృతి చెందగా నిర్వహించిన దశదిన కార్యక్రమంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ పాల్గొని గణేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని శ్రీకాంత్ అప్పగించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంల ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లె రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు గొల్లపెల్లి శ్రీనివాస్, పోరండ్ల రంజిత్, సూరయ్యపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అధ్యక్షుడు చంద్రు విజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బూడిద రమేష్, కొయ్యల వినయ్, తోటపల్లి ఉదేయ్, కిరణ్, గడ్డం శ్రీనివాస్, సందీప్, అక్కపాక సాత్విక్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బోరబండ డివిజన్ సమన్వయకర్తగా పత్తి కుమార్



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 30, (తెలంగాణ దిశ):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ డివిజన్ల వారిగా సమన్వయ కర్తల ను నియమించింది. ఇందులో భాగంగా ఎస్సి సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పత్తికొండ బోరబండ డివిజన్ సమన్వయ కర్తగా నియమిస్తూ ఎస్ సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రియం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పత్తి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.



నాగారం ఎస్ వి నగర్ రోడ్ నెంబర్ 8లో శ్రీలక్ష్మీ గణపతి అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం నిర్వహించిన హోమంలో అగ్నిహోత్రుడు గణపతి రూపంలో దర్శనమిస్తున్న దృశ్యం...
– (నాగారం, తెలంగాణ దిశ)

# ఇంటర్వెన్షనల్ రేడియోలజీతో చికిత్స లు సులభతరం




**కరీంనగర్,తెలంగాణ దిశ :** ఆధునిక వైద్యరంగంలో ఇంటర్నేషనల్ రేడియాలజీ ద్వారా చికిత్స విధానం ఒక మౌన విప్లమని, సులభమైన వైద్యంఅని కాన్సలటెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ శ్రీ హరీష్ వంకాయలపాటి అన్నారు. కరీంనగర్ నగరంలోని యశోద సోమా జి గూడ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడు తూ ఆధునిక సాంకేతికత ద్వారా ఇంటర్వెన్షనల్ రేడియాలజీ తో రోగులకు వైద్యులు అతి చిన్న రంధ్రాల ద్వారా శరీరంలోని రక్తనాళాల లో ప్రత్యేక పరికరాలు ప్రవేశపెట్టి పెద్ద శాస్త చికిత్స లేకుండానే అనేక క్లిష్ట వ్యాధులకు సమర్థవంతంగా చికిత్స చేయవచ్చునన్నారు. ఇది నేడు అవయవ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎండో వాక్యులర్ చికిత్సల ద్వారా పెద్ద శాస్త చికిత్స అవసరం లేకుండా తక్కువ నొప్పితో మెరుగైన వైద్యం ద్వారా దీర్ఘకాలిక ఫలితాలను పొందవచ్చు అన్నారు. సరైన ఇమేజ్ గైడెన్స్ తో చిన్న రంధ్రం ద్వారా ఖచ్చితమైన చికిత్స తో వేగంగా రోగి కోలుకునే విధానం అన్నారు.ఈ తరహా చికిత్సలు రోగుల కోసం సురక్షితమైన వని తెలిపారు. భవిష్యత్తు వైద్యరంగం ఇలాంటి మినిమల్ ఇన్వెసిస్ టెక్నిక్ లపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఇంటర్వెన్షనల్ రేడియాలజీ టెక్నాలజీ నిపుణత కరుణ అనే మూడు స్తంభాలపై నిలిచి ఉందన్నారు. ఇది ఆధునిక వైద్య రంగాన్ని మాత్రమే కాకుండా రోగుల జీవన ప్రమాణాలను కూడా మార్చుతుందన్నారు. మెదడు అలర్జీ, బలహీనతలకు రక్తనాళాల ద్వారా సూక్ష్మ కథేటర్లు ప్రవేశపెట్టి బలహీన ప్రదేశాన్ని మూసివేసి రక్తస్రావం లేదా స్ట్రోక్ ను నివారించచ్చని తెలిపారు. ఇలాగే మానవుని శరీరంలో అన్ని అవయవాలకు పెద్ద శాస్త్రచికిత్సలు లేకుండా చిన్న రంధ్రం ద్వారా చికిత్సలు చేయవచ్చు అని తెలిపారు. లెగ్ బ్లాకె జీలు,కిడ్నీ రక్తనాళా బ్లాక్ లు, ఈ విధానంతో తొలగించవచ్చు అన్నారు. క్యాన్సర్ కు సంబంధించిన లివర్, ఇతర అవయవాల లో ట్యూమర్లు ను రేడియో బిట్స్ ద్వారా ధ్వంసం చేయవ చ్చు కాలేయం జీర్ణాశయ వ్యవస్థలో కూడా ఈ విధానంతో చికిత్స అందించవచ్చు అత్యవసర ప్రమాద పరిస్థితుల్లో అంతర్గత రక్తస్రావం అరికట్టవచ్చని తెలిపారు. ఎముకలు పగుళ్లలో సిమెంట్ ఇంజక్షన్ ద్వారా చికిత్స చేయవచ్చును ఛాతి సంబంధిత చికిత్సలు లంగ్ ట్యూమర్లు, ప్యూరల్ ఎఫ్యూషన్,బ్రాంకియల్ బ్లీడింగ్ నివారించవచ్చు అన్నారు. దారనాత్మక విధానాలతో కచ్చితత్వమైన వైద్యాన్ని ఇంటర్వెన్షనల్ రేడియాలజీ అయ్యర్ ద్వారా అందించవచ్చు అని తెలిపారు. ఈ ఆధునిక వైద్య చికిత్స విధానాలను యశోద ఆసుపత్రి లో అందుబాటులో ఉన్నదని తెలిపారు.

# పర్యావరణ ప్రమాణాలు గాలికి



రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులతో వచ్చే పరిశ్రమల్లో వేలాది మందికి ఉపాధి కలగనుందని ప్రభుత్వం చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించడం లేదు. పైగా, ఆ పరిశ్రమల ఏర్పాటు కోసం జరిగే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలన్న డిమాండ్‌పై ఏకమవడం నూతన పరిణామం. ఉపాధి పేరుతో మోసగించి కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు లబ్ధి చేకూర్చాలన్న ప్రభుత్వ తాపత్రయానికి ప్రజా పోరాటాలు బ్రేకులు వేస్తున్నాయి. తమ ఆధీనంలోని పోలీసు బలగాలతో ప్రజలను భయపెట్టేందుకు చేసిన ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. ప్రజల ఆగ్రహం ముందు అణచివేత, నిర్బంధ చర్యలు సాగవని జన సమూహాలు పాలకులను హెచ్చరిస్తున్నాయి. పరిశ్రమలకు ఒకనాడు భూములిచ్చిన రైతులు ఇపుడెందుకు ససేమిరా ఇవ్వమంటున్నారు? అన్న ప్రశ్నకు ప్రభుత్వాల దగ్గర జవాబులు లేవు. కానీ భూములిచ్చి, ఉపాధి లేక బతుకు తెరువుకు ఊరూవాడా తిరుగుతున్న రైతులు, పేదలు, మత్స్యకారులు, చేతివృత్తిదారులకు అనేక చేదు అనుభవాలున్నాయి. నేర్చుకున్న జీవిత పాఠాలు న్నాయి. గూడు కట్టుకున్న బాధలున్నాయి. ఈ క్రమంలోనే ప్రైవేటు పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాలను నిరసన రూపంలో ప్రజాభిప్రాయ సేకరణలో తెలియజేస్తున్నారు.

అనకాపల్లి జిల్లాలోని సక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్కు వద్దంటే వద్దని ప్రజలు ఏక కంఠంతో చెప్పినా ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించిన ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను దెబ్బ తీసి ప్రైవేటీకరించేందుకు, స్థానికుల ఉపాధిపై ఊసెత్తని ఆర్సెలార్ మిట్టల్‌ను ప్రోత్సహించే ప్రభుత్వ కుట్రలను అర్థంచేసుకున్న ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో తమ అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు కానున్న ఈ పరిశ్రమలను ప్రజలు వ్యతిరేకిస్తుంటే, పెట్టి తీరాలని ప్రభుత్వం మొండిగా వుంది. పోలీసులను చూపి వెనక్కు తగ్గేలా చేయాలని ప్రభుత్వం చూస్తే, ఆ ఆలోచన విరమించుకొనేలా ఒత్తిడి పెంచాలని నిర్వాసితులు, బాధిత మత్స్యకారులు, ప్రజలు భావించారు. కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంత పర్యటనకు వెళ్లిన మంత్రి వాహనం ముందు తాటిచెట్టు అడ్డంపెట్టి మరీ పోరాడారు. ప్రజాపోరాటంతో తాత్కాలికంగా పనులు నిలిపివేస్తున్నట్టు మంత్రి ప్రకటించాల్సి వచ్చింది. విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడ మండలంలో గంగవరం పోర్టు ఆవరణలో అదానీకి చెందిన అంబూజా సిమెంట్ గ్రైండింగ్ పరిశ్రమ ఏర్పాటుకు పెట్టిన ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేసినట్లు అధికార యంత్రాంగం ప్రకటన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సొంత నియోజకవర్గం గాజువాక పరిధిలోని పెదగంట్యాడ ప్రాంతంలో ప్రజలు తిరగబడ్డారు. అదానీ కొమ్ముగాసే ప్రభుత్వ ఆటలు ఇక్కడ సాగనివ్వబోమని%ా% సిపిఎం, వామపక్షాలు ప్రజల పక్షాన నిలబడ్డాయి.

అదానీకి చెందిన గంగవరం పోర్టు ధూళి, దుమ్ముతో భరించలేని కాలుష్యంతో బాధపడుతున్న ప్రజల్లో అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై ఆగ్రహం వెల్లువెత్తింది. రాష్ట్రంలో తీరప్రాంతం, సెజ్‌లో ఏర్పాటైన ఔషధ, రసాయన పరిశ్రమలతో ఆ పరిసర ప్రాంత ప్రజలకు పీల్చే గాలి, తాగే నీరు ప్రమాదకరంగా మారాయి. ప్రాణాంతక వ్యాధులకు అవి కేంద్రంగా వున్నాయి. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను అటు ప్రభుత్వమూ, ఇటు పరిశ్రమాధిపతులు పూర్తిగా వదిలేశారు. కోట్ల విలువైన రాయితీలు, సదుపాయాలు కల్పించి పరిశ్రమాధిపతులకు లాభాలు సమకూర్చడంపైనే ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతున్నాయి. ఆ పరిశ్రమలకు భూములిచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన పేదలు, వృత్తిదారులను విస్మరించాయి.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని ముందుకు తెచ్చి ప్రజలకు కనీస భద్రత లేకుండా చేసింది మోడీ, చంద్రబాబు డబుల్ ఇంజన్ సర్కారు. కార్పొరేట్లు, పెట్టుబడిదారులు చట్టబద్ధ నియంత్రణలను పాటించాల్సిన అవసరం లేకుండా చేస్తున్నాయి ఈ ప్రభుత్వాలు. గాలిని, నీటిని కలుషితం చేస్తున్నా పట్టించుకోవడం మానేశాయి. చివరకు కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీల అధికారుల తనిఖీలపై ఆంక్షలు విధించి విచ్చలవిడితనానికి అవకాశం కల్పించాయి.

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో అత్యంత ప్రమాదకరమైన ఫ్యాక్టరీల జాబితాలో 386 పరిశ్రమలున్నట్లు 2023లో అధికార యంత్రాంగం గుర్తించింది. గత ఐదేళ్లలో 110 పరిశ్రమలకు నోటీసులు జారీ చేశారు. విశాఖ నగర వాసుల ఆరోగ్యాలను కాలుష్యంతో దెబ్బ తీస్తున్న విశాఖపట్నం పోర్టు ట్రస్ట్, గంగవరం పోర్టును పర్యావరణ ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్.టి.పి.సి కాలుష్యంతో మూల స్వయంవరం, సోమినాయుడుపాలెం ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. పరవాడ జవహర్ లాల్ నెహ్రూ ఫార్మా సిటీకి అనుకొనివున్న గ్రామాలు వాయు కాలుష్యంతో తల్లడిల్లుతున్నాయి. పరిశ్రమలు వ్యర్థ రసాయన జలాలను శుద్ధి చేయకుండా చెరువుల్లోకి విడిచిపెడుతున్నాయి. ఘన వ్యర్థాలను ఆరుబయట విడిచిపెట్టిన ఫార్మా సిటీ డెవలపర్ ర్యాంకీ యాజమాన్యానికి కాలుష్య నియంత్రణ అధికారులు నోటీసులు జారీ చేసినా చర్యలేమీ తీసుకోలేదు. ముత్యాలమ్మపాలెం ఉప్పుటేరు కాలుష్యమయమైంది. అచ్యుతాపురం సెజ్ లోని సిఇటిపి వ్యర్థాలను శుద్ధి చేయకుండా పూడిమడక వాగులోకి వదిలేయడంతో చేపలు చనిపోయి మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విచారణలో వ్యర్థాలను శుద్ధి చేయడంలేదని తేలడంతో నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసినప్పుడు స్పందించినా తర్వాత మామూలే. తిరిగి ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నారు. బ్రాండెక్స్ దుస్తుల కంపెనీలో 2022 జూన్ మూడున విష వాయువులు లీకై 410 మంది కార్మికులు అస్వస్థతకు గురైనా యాజమాన్యంపై చర్యల్లేవు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ 2023 డిసెంబర్‌లో ఆరు కోట్ల 94 లక్షల రూపాయల అపరాధ రుసుము హెటిరో డ్రగ్స్ మందుల కంపెనీకి విధించినా ఏ మార్పు లేదు. పరవాడ ఫార్మా సిటీ పక్కనున్న తాడి గ్రామాన్ని తరలిస్తామని పాలకులు ఊరించడమే తప్ప ఆచరణ లేదు. కాకపోతే కంటి తుడుపుగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలతో ఇంటికి 20 లీటర్ల మంచినీటిని సరఫరా చేస్తున్నారు. కార్పొరేట్ కంపెనీల కోసం పర్యావరణ నిబంధనలను మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. ప్రజాభిప్రాయ సేకరణ అవసరం లేకుండా కార్పొరేట్లకు లబ్ధి జరిగేలా చేసింది. ప్రత్యేకంగా అదాని కోసం సొంత క్యాప్టివ్ ప్లాంట్ లేని సిమెంట్ గ్రైండింగ్ యూనిట్లకు ముందస్తు అనుమతులు, పర్యావరణ అనుమతులు అవసరం లేదని నిబంధనలు సవరిస్తూ కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. నూతన నిబంధనలు అమలు లోకి వస్తే పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక (ఇఐఎ) రిపోర్టు తయారు చేయాల్సిన అవసరం వుండదు. ప్రజలకు హానికరంగా నిబంధనలు సవరించి కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చడానికి సిద్ధపడింది. ఈ నిబంధనలు. అమలు కాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై వుంది. ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినకుండా వుండాలంటే పర్యావరణ ప్రమాణాలను పరిశ్రమలు పాటించేలా నిబంధనలు కఠినతరం చేయాలి. ప్రమాణాల అమలుకు స్థానిక ప్రజలతో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయాలి.

## సేవా తరుణి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



**తొర్రూరు,తెలంగాణ దిశ :** లయన్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు లయన్స్ క్లబ్ సభ్యురాలు రేణుక రెడ్డి కోరిక మేరకు విద్యార్థిని,విద్యార్థులకు 22 ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం యాక స్వామి మాట్లాడుతూ ఈ బుక్స్ పిల్లలకు చాలా ఉపయోగకరమని, ఆ బుక్స్‌ని పూర్తిగా చదవడంవల్ల ప్రభుత్వ కళాశాలలోసీటు సంపాదించుకోవచ్చని, ప్లస్ టు వరకు పూర్తి విద్యను అభ్యసించే అవకాశం, మరియుప్రతి సంవత్సరం 12వేల రూపాయలను విద్యార్థికి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసిన సేవా తరుణి సభ్యులను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎన్ఎంఎంఎస్ ఇంచార్జ్ టి.కుమారస్వామి, క్లబ్ సెక్రటరీ లయన్ కూన పద్మావతి, లయన్ రేణుకా రెడ్డి,లయన్ ఉమా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కలవర పెడుతున్న పులి సంచారం



**ఆసిఫాబాద్,తెలంగాణ దిశ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి సంచారం స్థానిక ప్రజలు కలవర పెడుతోంది. నిన్న కాగజ్ నగర్ సార్సాల మండలంలోని అటవీశాఖ ప్రాంతంలో పెద్ద పులి సంచారాన్ని గుర్తించిన అటవీ శాఖ అధికారులు రాత్రి గ్రామంలో డప్పు చాటింపు వేయించారు. ఎవరు ఒంటరిగా అడవి ప్రాంతంలో వెళ్లొద్దని.. పశువులను అడవిలో మేతకు వెళ్లొద్దని పశువుల కాపరులను హెచ్చరించారు. ఇక దహేగాం మండలం లోని ఎర్ర వాగు సమీపంలోని తంగళ్లపల్లి చిన్న తిమ్మాపూర్ గ్రామాల్లో పంట పొలాల్లో పులి అడుగులు స్థానిక గ్రామస్తులు గుర్తించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లేందుకు జంకుతున్నారు. అటవీ శాఖ అధికారులు మాత్రం పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.

## గేమ్ ఛేంజర్ గా విజయ్...

చెన్నై, : తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈసారి తమిళ సుప్రసిద్ధ నటుడు తమిళనాడు రాజకీయాలను శాసించే పరిస్థితి కనిపిస్తోంది. ఆయన ఏర్పాటు చేసిన టీవీకే కు అక్కడి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మధురై నుంచి మొదలు పెడితే చెన్నై వరకు ఆయన నిర్వహించిన సభలకు భారీగా జనం వచ్చారు. దీంతో అక్కడ అధికార పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయి. దీనికి తోడు వారంతా కూడా విజయ్ పార్టీ మీద విమర్శలు చేయడం మొదలు పెట్టారు. ఇది ఇలా ఉండగానే కరూర్ ఘటన జరిగింది. దీంతో విజయ్ మీద అధికార పార్టీ విమర్శలు చేయడం మొదలుపెట్టింది. రాజకీయంగా తొక్కే ప్రయత్నాన్ని విజయవంతంగా చేసింది. ఎప్పటికైనా నిజమే గెలుస్తుంది అనే సిద్ధాంతాన్ని నమ్మిన విజయ్.. తనమీద జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు. కరూర్ ఘటనలో తన ప్రమేయం లేకపోయినప్పటికీ ఇబ్బంది పెడుతున్నారని.. పార్టీని అనవసరంగా విమర్శిస్తున్నారని అతడేకంగా సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారు. దీంతో సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది.. కరూర్ ఘటనపై తమిళనాడు ప్రభుత్వంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని తప్పు పట్టింది. ఇదంతా కూడా రాజకీయ కక్షతో చేస్తున్నారని ప్రశ్నించింది. కరూర్ ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని కేంద్ర దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. అంతేకాదు ఈ వ్యవహారం మొత్తాన్ని కూడా సిబిఐ మాత్రమే చేయాలని సోమవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో టీవీకే పార్టీ



అధినేత విజయ్ కి కాస్త ఉపశమనం లభించింది.గత నెల 27న కరూర్ ప్రాంతంలో తమిళ వెట్రి కట్చి అధినేత విజయ్ కరూర్ ప్రాంతంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ పెట్టారు. ఈ మీటింగ్ కు భారీగా జనం వచ్చారు. ఆ సమయంలో తొక్కిసలాట జరిగింది. ఆ ప్రమాదంలో 41 మంది చనిపోయారు. ఇంతమంది చనిపోయిన నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. తమిళనాడు అధికారులు దర్యాప్తు చేయ డం పట్ల విజయ్, ఇతర నేతలు అభ్యంతర వ్యక్తం చేశారు. ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ ఆంజరియా తో కూడిన ధర్మసనం తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు చెప్పింది. విజయ్ కోరినట్టుగానే సిబిఐతో ఈ కేసును విచారించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు ఈ కేసులో తమిళనాడు రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం సేకరించిన ఆధారాలను సిబిఐ కి అప్పగించాలని పేర్కొంది.. ఈ ఘటనలో నిజాలను వెలికి తీసి.. ప్రజల ముందు ఉంచాలని.. సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.సుప్రీంకోర్టు దాకా ఈ కేసును తీసుకువెళ్లడంలో టీ వీ కే కార్యదర్శి బుస్సి ఆనంద్ కీలక పాత్ర పోషించారు. ఆయన విజయ్‌కి నమ్మినబంటులాగా ఉన్నారు. పార్టీకార్యకలాపాలను ప్రజల్లో కి తీసుకెళ్లడంలో విజయవంతమవుతున్నారు. ఆయన సీనియర్ రాజకీయ నాయకుడు కావడంతో.. రాజకీయ అనుభవాన్ని ఉపయో గించుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇంతటి కష్టకాలంలో విజయ్ అంతటి ధైర్యంతో ఉన్నారంటే దానికి ప్రధాన కారణం ఆనంద్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. సుప్రీంకోర్టు టీవీ కేకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే నిజం బయటపడుతుందని.. డీఎంకే పార్టీ చేసిన దారుణం వెలుగులోకి వస్తుందని ఆనంద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు ఉపాధ్యాయుల ముందడుగు

**హుజురాబాద్,తెలంగాణ దిశ :**పర్యావరణ పరిరక్షణకు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధ ఉద్యమానికి మండలంలోని ఉపాధ్యాయులు ముందడుగు వేశారు. హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల సమాజంపై పడుతున్న ప్రతికూల ప్రభావాలపై అవగాహన కల్పించడానికి ఉపాధ్యాయులు స్వయంగా ముందడుగు వేసి, ఈ మూడు రోజుల శిక్షణలో మధ్యాహ్న భోజనానికి ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లకు బదులుగా స్టీల్ గ్లాస్, ప్లేట్లు వినియోగించి ఆదర్శంగా నిలిచారు. దుద్దెనపెల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ కుమ్మరికుంట సుధాకర్, ఉపాధ్యాయులను ప్రేరేపించి పర్యావరణ హిత దృక్పథాన్ని ఆచరణలో చూపుతూ ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణానికి తమ వంతు పాత్ర పోషించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠశాలల్లో పర్యావరణంపై అవగాహన కల్పించాలంటే, ముందుగా మనమే ఆచరణలో మార్పు తీసుకురావాలని అన్నారు.

## బాలయ్యకు మంత్రి పదవి...?



**అనంతపురం,తెలంగాణ దిశ:** తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు, లోకేష్ తర్వాత ఎవరూ అంటే.. తప్పకుండా బాలకృష్ణ అని సమాధానం వస్తుంది. ప్రస్తుతం నందమూరి కుటుంబం నుంచి రాజకీయంగా యాక్టివ్ గా ఉన్నది ఆయనే. ఒక విధంగా చెప్పాలంటే పదవులు ఆశించకుండా పార్టీలో ఉంటూ వస్తున్నారు బాలయ్య. నందమూరి కుటుంబాన్ని జనాలు గుర్తించుకునే విధంగా ఉండడం కోసమే ఆయన ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వరుసగా హిందూపురం నుంచి మూడుసార్లు గెలిచారు. 2019 జగన్ ప్రభంజనంలో సైతం గట్టిగానే నిలబడ్డారు బాలకృష్ణ. అందుకే 2024 ఎన్నికల్లో గెలిచేసరికి ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని భావించారు. కానీ ఒకవైపు సీఎం గా చంద్రబాబు ఉండగా.. లోకేష్ మంత్రిగా ఉన్నారు. సమీకరణల దృష్ట్యా బాలకృష్ణకు చాన్స్ లేదు. అలాగని తనకు మంత్రి పదవి కావాలని బాలకృష్ణ ఎన్నడూ కోరలేదు. కనీసం ఒక్క పని కోసం గురించి కానీ.. పదవి కోసం కానీ పట్టుబట్టే గుణం కాదు నందమూరి బాలకృష్ణ ది. అయితే ఇటీవల జరిగిన పరిణామాల క్రమంలో నందమూరి బాలకృష్ణ మంత్రిగా చూడాలనుకుంటున్నారు అభిమానులు. అందుకే తమ మనసులో ఉన్న మాటను బయట పెడుతున్నారు. తాజాగా హిందూపురంలో సైతం అభిమానులు ఇదే డిమాండ్ చేశారు. కానీ బాలకృష్ణ మాత్రం సున్నితంగా స్పందించారు. 2014లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారు నందమూరి బాలకృష్ణ. అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఆ నియోజకవర్గంలో నందమూరి తారక రామారావు, అటు తరువాత నందమూరి హరికృష్ణ ప్రాతినిధ్యం వహించిన పరిస్థితి ఉంది. అక్కడ నందమూరి కుటుంబానికి ప్రత్యేక అభిమానులు ఉన్నారు. అందుకే బాలకృష్ణ ఆ నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. 2014లో నందమూరి బాలకృష్ణ గెలవడం.. టిడిపి అధికారంలోకి రావడంతో తప్పకుండా మంత్రి పదవి లభిస్తుందని అంచనా వేశారు. కానీ తనకు రాజకీయాల కంటే సినిమాలే మొదటి ప్రయారిటీ అన్నట్టు బాలకృష్ణ వ్యవహరించారు. పైగా నారా లోకేష్ అప్పుడే మంత్రి అయ్యారు. ఒకే కుటుంబంలో మూడు పదవులు సరికాదని భావించి బాలకృష్ణ కూడా మంత్రి పదవి కోసం డిమాండ్ చేయలేదు. ఒక విధంగా చెప్పాలంటే లోకేష్ రాజకీయ ఎదుగుదల కోసమే బాలకృష్ణ వెనక్కి తగ్గారన్న టాక్ అప్పట్లో ఉండేది. ఇప్పుడు కూడా బాలకృష్ణ పార్టీ కోసం ఉన్నారే తప్ప పదవుల కోసం కాదన్నట్టు ఉంటారు.సినీ పరిశ్రమలో మెగా కుటుంబం వర్సెస్ నందమూరి కుటుంబం అన్నట్టు ఉండేది. అభిమానుల మధ్య వైరుధ్యం ఉండేది. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో పవన్ నేతృత్వంలోని జనసేన కీలకపాత్ర పోషించింది. పవన్ టిడిపి తో కలిసి పని చేశారు. కష్టకాలంలో కూడా చంద్రబాబు కుటుంబానికి అండగా నిలిచారు. టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. అయితే పవన్ కళ్యాణ్ కంటే చిత్ర పరిశ్రమలో బాలకృష్ణ సీనియర్. రాజకీయంగా కూడా ఒకరకంగా సీనియర్. అయితే అదే సమయంలో పవన్ పట్ల గౌరవభావంతో ఉన్నారు బాలకృష్ణ. కానీ బాలకృష్ణ అభిమానులు మాత్రం ఆయనను మంత్రి పదవిలో చూడాలనుకుంటున్నారు. ఒక అడుగు ముందుకేసి పవన్ కళ్యాణ్ కు మంత్రి ఇచ్చారు.. తమ అభిమాన నాయకుడికి ఎందుకు ఇవ్వరన్న ప్రశ్న కూడా వినిపించింది. కానీ పదవి కోసం ఎన్నడు బాలకృష్ణ రియాక్ట్ కాలేదు. పార్టీ కోసం ఆయన పని చేస్తూ వచ్చారు. సింహభాగం సినిమాలకు కేటాయిస్తూ.. హిందూపురం శాసనసభ్యుడిగా కొనసాగుతున్నారు.తాజాగా తన సొంత నియోజకవర్గం హిందూపురంలో పర్యటించారు నందమూరి బాలకృష్ణ. సోమవారం ఉదయం బాలయ్య స్థానికులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఓ పాఠశాలలో విద్యార్థులను కలిసేందుకు బాలయ్య కారులో వెళ్తుండగా కొంతమంది అభిమానులు రోడ్డుకు అడ్డంగా నిల్చున్నారు. బాలయ్యను మంత్రిగా చూడాలని ఉందంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. వారిని చూసి కారు దిగిన బాలయ్య ఏది మాట్లాడకుండా నవ్వుతూ సముదాయించే ప్రయత్నం చేయబోయారు. దేనికైనా సమయం వస్తుందని కార్యకర్తలకు నచ్చజెప్పి అందరికీ. అనంతరం అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఫాసిజం ఆధునిక కాలపు పెడధోరణి



ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఫాసిస్టు శక్తులు చెలరేగుతున్నాయి. ఆ శక్తులుబలపడిన దేశాల జాబితాలో భారతదేశం కూడా ఉంది. ఇక్కడ ఫాసిస్టు హిందూత్వ శక్తులు బలపడడమే కాక ఒక దశాబ్దానికి పైగా అధికారాన్ని కూడా చెలాయిస్తున్నారు. మైనారిటీలు "పరాయివా రు" అని వారి పట్ల మెజారిటీ మతస్తులలో విద్వేష భావనలను రెచ్చగొట్టి, రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక, ప్రజాస్వామిక స్వభావాన్ని నాశనం చేస్తున్న ఈ "హిందూ ఆధిక్య ధోరణి" ఇలా పేట్రేగిపోతుండడం పట్ల దేశంలోని ఉదారవాదులు, అభ్యుదయవాదులు తీవ్రంగా కలత చెందుతున్నారు. ఈ పరిణామం వెనుక కారణాలను విశ్లేషిస్తున్నారు. ఈ ఫాసిస్టు ధోరణి తలెత్తడం వెనుక పలు కారణాలు కనిపిస్తున్నాయి. ఆర్.ఎస్.ఎస్ భారీ ఎత్తున విద్యా సంస్థలను స్థాపించి వాటి ద్వారా చిన్నతనం నుంచీ విషపూరితమైన మతోన్మాద భావజాలాన్ని ఎక్కిస్తున్నది. బాబ్రీ మసీద్ ఉద్యమం ద్వారా మెజారిటీ మతస్తులలో చాలా శక్తివంతంగా మతోన్మాద–ఫాసిస్టు ధోరణిని రాజేసింది. ఆ ఉద్యమం 400 సంవత్సరాలనాటి మసీదును ధ్వంసం చేసి ఆ తర్వాత అక్కడ ఒక దేవాలయాన్ని నిర్మించడానికి దారి తీసింది. వలస పాలన కు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం ద్వారా ప్రజానీకంలో వ్యాపించిన లౌకిక విలువలు క్రమంగా పలచబడ్డాయి. దేశ విభజన సందర్భంగా జరిగిన ఘర్షణల వారసత్వాన్ని ఆధారం చేసుకుని దేశంలో మత ప్రాతిపదికన ప్రజానీకాన్ని విభజించేందుకు పూనుకున్నారు.

ఈ విషయమై జరుగుతున్న చర్చ యావత్తూ హిందూత్వ ధోరణిని కేవలం ఒక చారిత్రిక ధోరణిగానే పరిగణిస్తోంది. 'భారతదేశంలో భిన్న మతాల, సంస్కృతుల సమ్మేళనంతో సాగుతున్న సమాజం ఇప్పటికీ ప్రజల్లో మత విద్వేష చీలికలను పూర్తిగా వదిలించుకోలే కపోయింది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, స్వాతంత్ర్యం తర్వాత రూపొందిన రాజ్యాంగం భిన్న మతాల, విశ్వాసాల, సంస్కృతులతో కూడినదిగా భారతదేశం ఉండాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశాయి. ఐనప్పటికీ, మత ప్రాతిపదికన విద్వేష రాజకీయాలను నడిపే అవకాశం హిందూత్వ శక్తులకు ఉన్నది అంటే దానికి కారణం ప్రజల్లో ఇంకా మత ప్రాతిపదికన చీలికలు కొనసాగుతూ వుండడమే.' ఇలా భారతదేశ చారిత్రిక పరిణామ క్రమంలో తలెత్తిన ధోరణిగా హిందూత్వను పరిగణించడం జరుగుతోంది.

ఈ విశ్లేషణలో చాలా లోతైన పరిశీలన ఉన్నప్పటికీ, అది అసంపూర్ణమైనదిగానే ఉంది. వర్తమాన కాలంలో హిందూత్వ అనేది బలంగా పెరగడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఫాసిజం బలపడుతున్న క్రమంలో ఒక భాగం అని ఈ విశ్లేషణ పరిగణించడం లేదు. అర్జెంటీనాలో మిలెయి, ఇటలీలో మెలోని, హంగేరీలో ఓర్బన్, అమెరికాలో ట్రంప్, ఇండియాలో మోడీ, టర్కీలో ఎర్డగాన్, ఇజ్రాయిల్‌లో నెతన్యాహు (ఇతగాడు తక్కినవాళ్ళకన్నా అదనంగా అసహ్యకర, వికృత స్వభావం కలిగివున్నాడు) – వీళ్ళందరిలోనూ ఒక ఉమ్మడి లక్షణం ఉంది. వీళ్ళంతా ప్రపంచవ్యాప్తంగా ఆధిక్యతను సాధిస్తున్న ఫాసిస్టు శక్తులలో భాగం. ఇంకా కొన్ని దేశాల్లో వీళ్ళు ఇంకా అధికారంలోకి రాలేకపోయినప్పటికీ, అధికార పీఠం చేరువలో ఉన్నారు. ఫ్రాన్స్‌లో మెరైన్ లీ పెన్, జర్మనీలో ఎఎఫ్‌డి పార్టీ అటువంటివే. ఇంత బలంగా ఈ ఫాసిస్టు శక్తులు విజృంభించడం ఈ మధ్య కాలంలో మనం ఎన్నడూ చూడలేదు. అందుచేత హిందూత్వ శక్తుల పెరుగుదల కేవలం ఇండియాకే పరిమితమైన ఒక ప్రత్యేక ధోరణిగా పరిగణించడం వలన సమగ్రమైన వివరణ రాదు.

ఈ విశ్లేషణలో మరొక అసమగ్రత ఉంది. దీని వెనుక ఎటువంటి వర్గ ప్రాతిపదికా లేకపోవడమే ఆ అసమగ్రతకు కారణం. సాంప్రదాయకంగా హిందూత్వ శక్తులను సమర్థిస్తూ వచ్చిన వర్గాలుగా దుకాణదారులు, చిన్న వ్యాపారులు, పెటీ బూర్జువా వర్గంగా పరిగణించబడే ఇతరులు ఉంటూవచ్చారు. ఇప్పుడు హిందూత్వ శక్తులు అధికారంలో ఉన్నాయి కనుక ఈ పెటీ బూర్జువా వర్గం అధికారాన్ని చేజిక్కించుకుంది అని అనుకోగలమా? వర్గ ప్రాతిపదికన హిందూత్వ శక్తులు అధికారంలోకి రావడాన్ని ఏవిధంగా వివరించగలం?

ఈ రెండు రకాల అసమగ్రతలనూ అధిగమించాలంటే ముందు మనం ఈ హిందూత్వ అనే ధోరణిని పూర్తిగా ఆధునిక కాలానికి చెందిన ధోరణిగా గుర్తించాలి. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆధునిక ఫాసిస్టు ధోరణికి చెందిన భారతీయ రూపంగా మనం హిందూత్వను గుర్తించాలి. ఈ హిందూత్వ వాదులు హేతుబద్ధతను పూర్తిగా విడిచిపెట్టేశారు. గతంలో జరిగినట్టుగా వా ళ్ళు చెప్తున్న చారిత్రిక ఘటనలకు ఎటువంటి ఆధారాలూ లేవు సరికదా వాళ్ళు చెప్పేది వాస్తవం కాదు అని నిర్ధారించడానికి కావలసినన్ని ఆధారాలు ఉన్నాయి. వాళ్ళు చెప్పేదాన్ని బట్టి వాళ్ళు ఆధునిక కాలానికి ముందు నుంచీ ఉన్న ధోరణికి, అశాస్త్రీయ భావజాలానికి ప్రతినిధులని అనుకుంటాం. కాని కేవలం ఆ కారణాన్ని ఆధారంగా చేసుకుని ప్రపంచవ్యాప్తంగా ముందుకొస్తున్న ఈ ఫాసిస్టు ఉద్యమాలను అర్థం చేసుకోలేం. ఈ తరహా శక్తులన్నీ ఇప్పుడు బూర్జువా వర్గంలోని అత్యంత శక్తివంతమైన భాగం అయిన గుత్త పెట్టుబడిదారీ వర్గపు మద్దతుతో తెగబడుతున్నాయి. ఈ గుత్త పెట్టుబడిదారీవర్గం అనేది ఆధిపత్యంలో ఉండడం ఒక ఆధునిక కాలపు ధోరణి ( తమలో తాము పోటీ పడుతూ వుండే దశ నుండి బూర్జువా వర్గం గుత్త పెట్టుబడిదారీ దశకు మార్పు చెందడం అనేది 20వ శతాబ్దపు ధోరణి అని లెనిన్ నిర్ధారించాడు). అటువంటి గుత్త పెట్టుబడిదారీ వర్గం మద్దతుతో బలపడుతున్న ఫాసిజం అనేది కూడా ఆధునిక కాలపు ధోరణి అని మనం గుర్తించాలి.

అన్ని ఆధునిక సమాజాల్లోనూ ఈ ఫాసిస్టు మూకలు ఉంటూనే వచ్చాయి. ఐతే సాధారణంగా అవి సమాజపు కేంద్ర స్థానంలో కాకుండా, దాని అంచుల్లోనే ఉంటూవచ్చాయి. ఎప్పుడైతే గుత్త పెట్టుబడిదారీ వర్గం ఆ ఫాసిస్టు శక్తులకు తన ఆర్థిక సహాయాన్ని తోడు చేసిందో, తన ఆధీనంలోని మీడియాను అండగా నిలబెట్టిందో అప్పుడు మాత్రమే ఈ ఫాసిస్టు శక్తులు కేంద్ర స్థానానికి ఎగబాకాయి. అంటే బడా పెట్టుబడికి ఈ ఫాసిస్టు శక్తుల అవసరం ఎప్పుడైతే వచ్చిందో అప్పుడు మాత్రమే అవి అధికారానికి రాగలిగాయి. ఆ బడా పెట్టుబడిదారీ వర్గపు అవసరాలను నెరవేర్చడానికి ఈ ఫాసిస్టు శక్తులు ఆ వర్గంతో చేతులు కలిపి భాగస్వాములయ్యాయి. అందుచేత ఈ ఫాసిస్టు శక్తుల పాలన అంటే అది గుత్త పెట్టుబడిదారీ వర్గ పాలన అని, అందునా, అత్యంత క్రూరమైన, నిర్బంధపూరితమైన పాలన అని మనం అర్థం చేసుకోవాలి. ఆ గుత్త పెట్టుబడిదారీ వర్గంలో కూడా కొత్తగా తలెత్తిన, అత్యంత అభివృద్ధి నిరోధక స్వభావం కలిగిన, కొల్లగొట్టే ధోరణి కలిగిన భాగం యొక్క పాలన ఇది. ఫాసిస్టు రాజ్యం అంటేబహిరంగంగా ఉగ్రవాద చర్యలకు పాల్పడే నియంతృత్వం అని, అది ఫైనాన్సు పెట్టుబడి యొక్క అత్యంత అభివృద్ధి నిరోధక భాగపు నియంతృత్వం అని కొమింటర్న్7వ మహాసభఅధ్యక్షుడుజార్జి డిమిట్రో వ్ ప్రకటించాడు. ప్రసిద్ధి చెందిన ఆర్థికవేత్త మైకేల్ కాలెక్కీ కూడా అదే ధోరణిలో, ఫాసిస్టు పాలన అంటే బడా పెట్టుబడికి, ఫాసిస్టు శక్తులకు మధ్య ఏర్పడిన భాగస్వామ్యపు పాలన అని వర్ణించాడు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభం తలెత్తి, బడా పెట్టుబడిదారీ వర్గపు పెత్తనానికి ముప్పు ఏర్పడిన తరుణంలో ఇటువంటి భాగస్వామ్యం అవసరం అవుతుంది. శ్రామిక ప్రజానీకాన్ని నిలువునా చీల్చి వారి దృష్టిని అప్రధానమైన అంశాల మీదకు మళ్ళించగలిగే చర్చను లేవనెత్తడం ద్వారా ఆ శ్రామిక ప్రజలు ఐక్యమై తన పెత్తనాన్ని సవాలు చేయకుండా నిరోధించడం బడా పెట్టుబడిదారీ వర్గానికి అవసరం. ఆ అవసరాన్ని నెరవేర్చగల లక్షణం ఫాసిస్టు మూకలకు ఉంటుంది. దానికి తోడు వాటికి నియంతృత్వ ధోరణులు కూడా బలంగా ఉంటాయి. అందుకే సంక్షోభ సమయంలో బడా పెట్టుబడి ఈ ఫాసిస్టు శక్తులతో జత కడుతుంది. 1930 దశకంలో మహామాంద్యం రూపంలో పెట్టుబడిదారీ సంక్షోభం తలెత్తినప్పుడు ఫాసిస్టు శక్తులు మొదటిసారి అధికారంలోకి వచ్చాయి. వర్తమానంలో దీర్ఘకాలంగా ఆర్థికమాంద్యం, తీవ్ర నిరుద్యోగం కొనసాగుతున్న పరిస్థితి ఉంది. 2008లో రియల్ ఎస్టేట్ బుడగ అమెరికాలో పేలిపోయిన అనంతరం నయా ఉదారవాద విధానాలు సంక్షోభంలో పడ్డాయి. అందుకే ఈ కాలంలో ప్రపంచంలోని అనేక దేశాల్లో ఫాసిస్తు శక్తులు బలంగా ముందుకొస్తున్నాయి.

ఫాసిజం–అది ఇంతకు మునుపటిది కాని, వర్తమానంలో కాని, ఒక ఆధునిక ధోరణి. అది పాతకాలపు ముసుగు వేసుకుని వస్తుంది. అది కూడా ఆ పాత కాలాన్ని అత్యంత ఆదర్శవంతంగా చిత్రిస్తూ వస్తుంది. ఆ ఫాసిస్టు శక్తులు మాత్రం ఆ పాతకాలపు భావజాలానికి ప్రతిరూపాలుగానే ఉంటారు. ఐతే, కేవలం ఈ పాతకాలపు భావజాలం బలపడినందువల్లే వాళ్ళు అధికారం దాకా వచ్చారని భావిస్తే, అప్పుడు వాళ్ళకి గుత్త పెట్టుబడిదారీ వర్గంతో ఏర్పడిన బంధం గురించి, పెట్టుబడిదారీ వ్యవస్థతో బంధం గురించి మనం గుర్తించలేకపోతాం. ఫాసిస్టు శక్తులు బలపడడం అనేది ఆధునిక గుత్త పెట్టుబడిదారీ వర్గం పాతకాలపు పనిముట్టును తన ప్రయోజనాల కోసం వాడుకుంటోందన్న సత్యాన్ని మనం గుర్తించాలి.

ఇండియాలో ఆర్.ఎస్.ఎస్ గత వందేళ్ళుగా ఉనికిలో ఉంది. కాని కేంద్రంలోకి తన రాజకీయ సంస్థ అయిన బిజెపి అధికారంలోకి రావడం 2014లో మాత్రమే సాధ్యం అయింది. అది కూడా దేశంలోని బడా బూర్జువావర్గం మద్దతును అది పొందినతర్వాతనే. ఫాసిస్టు శక్తులకి, బడా పెట్టుబడిదారీ వర్గానికి మధ్య అనుబంధాన్ని ఏర్పరచడంలో ప్రధాన పాత్ర పోషించినవాడు నరేంద్ర మోడీ. అందుకే ప్రధాని పదవికి అతగాడి పేరును మొట్టమొదటగా ప్రతిపాదించినది కూడా ఆ బడా పెట్టుబడిదారులే. గుజరాత్‌లో జరిగిన పెట్టుబడిదారుల శిఖరాగ్ర సమావేశంలో (అప్పటికి మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు), మోడీ పేరును ముందుకు తెచ్చారు.

ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా జరిపే పోరులో విజయం సాధించాలంటే ముందు మనం అది ఒక ఆధునిక కాలపు పెడధోరణి అన్నది గుర్తించాలి. అలా కాకుండా, అది కేవలం కాలం చెల్లిన భావజాలపు రూపం గానే మనం భావిస్తే అప్పుడు మనం దానిని ఓడించడానికి మరింత వేగంగా ఆధునికీకరణను చేపట్టాలని పోరాడవలసి వుంటుంది. అంటే నయా ఉదారవాద విధానాలను మరింత వేగంగా అమలు జరపాలని డిమాండ్ చేయాల్సి వస్తుంది. అలా కాకుండా ఈ ఫాసిస్టు శక్తులు బలపడడం వెనుక దానికి గుత్త పెట్టుబడిదారులతో బంధం ఉందని, నయా ఉదారవాద విధానాలను అమలు చేసినందువల్లే పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రస్తుత సంక్షోభం ఏర్పడిందని, గ్రహించాలి. ఆ సంక్షోభ కాలంలో తమ పెత్తనాన్ని నిలబెట్టుకోడానికే గుత్త పెట్టుబడిదారులు ఫాసిస్టు శక్తులతో కూటమి కట్టారు. అందుచేత మనం ఫాసిస్టు శక్తుల మీద జరిపే పోరాటం నయా ఉదారవాద విధానాల చట్రాన్ని బద్దలుగొట్టి ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాల కోసం జరిపే పోరాటంతో ముడిపడి వుంటుంది. నయా ఉదారవాద విధానాల చట్రాన్ని బద్దలు కొట్టనిదే అది సృష్టించిన సంక్షోభం నుంచి బైట పడడం కుదరదు. ఆర్థిక ప్రత్యామ్నాయం కోసం పోరాడకుండా కేవలం రాజకీయంగా ఫాసిస్టు శక్తులను ఓడించినా, వాటి ఓటమి తాత్కాలికమే ఔతుంది. వాళ్ళు మళ్ళీ అధికారంలోకి వస్తారు. అమెరికాలో ట్రంప్ మళ్ళీ అలాగే అధికారంలోకి వచ్చాడు. గుత్త పెట్టుబడిదారులకు ఆ ఫాసిస్టు శక్తులతో జత కడితే తప్ప పని జరగదు. అందుచేత ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా పోరాటం అంటే కేవలం రాజకీయంగా లౌకిక, ప్రజాస్వామ్య, ఫాసిస్టు–వ్యతిరేక శక్తులను కూడగడితే చాలదు. దానికి తోడు నయా ఉదారవాద విధానాలను అధిగమించి ముందుకు సాగేందుకు దోహదం చేసే కనీస ఆర్థిక కార్యక్రమం కూడా అవసరం. ముందడుగు వేయడానికి ఈ ఆర్థిక కార్యక్రమం కనీసం కొన్ని కీలక అంశాల విషయంలోనైనా రూపొందించాల్సి వుంటుంది.

## హైదరాబాద్ టూ శ్రీశైలంగా వయా నల్లమల హెలి టూరిజం...

హైదరాబాద్, : తెలంగాణ పర్యాటక రంగానికి కొత్త ఉత్సాహం రానుంది. రాష్ట్ర ప్రభుత్వం హెలీ టూరిజానికి శ్రీకారం చుట్టింది. మొదటి దశలో హైదరాబాద్ నుంచి శ్రీశైలం వరకు హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభించే దుకు పర్యాటక శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే పర్యాటక శాఖ ప్రైవేట్ భాగస్వామ్యంతో కలిసి హెలికాప్టర్ సేవలను ప్రారంభించనుంది. 'ఈజ్ మై ట్రిప్' వంటి ప్రముఖ సంస్థలతో చర్చలు ఇప్పటికే పూర్తి అయ్యాయి. మొదట వారాంతాల్లో సేవలు నడిపి, ప్రజల ఆదరణ బట్టి సేవలను విస్తరించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త రూపురేఖలు రానున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ సేవలు హైదరాబాద్– శ్రీశైలం మధ్య అందుబాటులో ఉండనున్నాయి. హైదరాబాద్ నుంచి బయలుదేరిన హెలికాప్టర్ నల్లమల అడవులు, సోమశిల, అమరగిరి వంటి ప్రాంతాల అందాలను పై నుంచి చూపిస్తూ శ్రీశైలం చేరుకునేలా రూట్ ప్లాన్ సిద్ధం చేశారు. శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉన్నందున, రెండు రాష్ట్రాల ప్రభుత్వాల సమన్వయంతో ఈ ప్రాజెక్టను ముందుకు తీసుకెళ్లనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఐదు నుంచి ఆరు గంటలు పడుతోంది. అయితే హెలికాప్టర్ ద్వారా ప్రయాణిస్తే కేవలం గంటలోపే గమ్యం చేరుకోవచ్చు. దీంతో ఉద్యోగులు, కుటుంబాలు, అంతర్జాతీయ పర్యాటకులు వీకెండ్ ట్రిప్‌లకు సౌకర్యవంతంగా ఈ సేవలను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది.

ఒక్కో ట్రిప్ కు ఆరుగురు నుండి 8 మంది: ఒక్కో హెలికాప్టర్లో ఆరుగురు నుంచి ఎనిమిది మంది ప్రయాణించే సీటింగ్ సామర్థ్యం ఉంటుంది. పర్యాటక శాఖ ఈ టూర్‌ను రెండు నుంచి మూడు రోజుల ప్యాకేజీ రూపంలో రూపొందిస్తోంది. ఇందులో ప్రయాణం, దర్శనం, వసతి వంటి అన్ని సౌకర్యాలు ఉంటాయి. త్వరలోనే టికెట్ ధరలు ఖరారు చేసి, బుకింగ్‌ల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ మరియు మొబైల్ యాప్‌ను ప్రారంభించనుందిహెలీ టూరిజం విజయవంతమైతే, రెండవ దశలో వరంగల్, ములుగు జిల్లాల్లోని రామప్ప ఆలయం, లక్నవరం సరస్సు వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు కూడా హెలికాప్టర్ సర్వీసులను విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో తెలంగాణ పర్యాటకం దేశ పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి నాటికి ప్రారంభమయ్యే ఈ హెలీ టూరిజం ప్రాజెక్ట్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## మమతా బెనర్జీ బాధ్యతా రాహిత్యం..!

సమాజంలో రాక్షస ప్రవృత్తి పెరుగుతోంది. అత్యాచారాలు, హత్యలు, హత్యాకాండలు పెచ్చుమీరడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా వరుస ఘటనలు తీవ్రమైనవిగా పరిగణించాలి. ప్రభుత్వాలు ఈ తరహా నేరాలపై అధ్యయనం చేయాలి. కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలి. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఎపి, తెలంగాణ ఇలా అనేక రాష్ట్రాల్లో సభ్యసమాజం తలదించుకునేలా ఘటనలు జరుగుతున్నాయి. చివరకు చిన్నారి బాలలపైనా మూర్ఖులు లైంగికదాడులకు పాల్పడడం దారుణం. హైదరాబాద్‌లో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలలపై ఉపాధ్యాయులే లైంగిక దాడికి తెగించడం దుర్మార్గపు చర్య. ఇలాంటి వారిని బహిరంగం గానే ఉరితీయాలి. ఇకపోతే మళ్లీ అక్కడక్కడా పరువు హత్యలు సాగుతున్నాయి. కులాలు, మతాలు కలవక పోవడం తో ప్రేమ పెళ్లిళ్లకు అడ్డుపడుతున్నారు. ఇలా సమాజంలో భయం లేకపోవడం వల్ల, చట్టాల్లో లొసుగుల వల్ల ప్రజల్లో రాక్షసత్వం పెరిగిపోతోంది. అత్యాచారాలు సులవుగా చేసేస్తున్నారు. దొంగతనాలు, హత్యలకుకొదువే లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు బాధ్యతా రహితంగా ఉన్నాయి. అత్యాచార ఘటనపై స్పందిస్తూ..అర్థరాత్రి ఆ అమ్మాయి ఒంటరిగా ఎందుకు బయటకు వచ్చిందని పెడసరంగా ప్రశ్నించారు. ఒక సిఎంగా ఉన్న మమత మహిళ అయినా ఇలాంటి విషయాల్లో కనీస ఇంగితం లేకుండా మాట్లాడారు. కొన్నేళ్లుగా మహిళలపై నేరాల్లో బెంగాల్, కోల్‌కతా ముందువరసలో ఉంటున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదికలు ఘోషిస్తున్నాయి. దుర్గాపూర్ అత్యాచార దుర్ఘటనను ఖండిస్తూ మహిళలు, విద్యార్థులు, డాక్టర్స్ సంఘాలు, ఆరోగ్య కార్యకర్తల నుంచి రెండు రోజులుగా ఆందోళనలు పెల్లుబక గా, బాధ్యత కలిగిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత స్పందన బాధితు రాలిని, కుటుంబ సభ్యులను, యావత్ మహిళాలోకాన్ని కించపరిచిం ది. రాత్రిపూట క్యాంపస్ నుంచి బయటికి ఎందుకు వెళ్లింది, ఆ సమయంలో ఏం పని, అని సిఎం అసహనం చెందారు. ఏ సమయం లోనైనా బయటికి వెళ్లడం ప్రాథమిక హక్కు అయినప్పటికీ స్త్రీలు రాత్రుళ్లు రోడ్లపైకి రాకూడదని విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క మహిళ ఇంటి ముందు పోలీసులను కాపలాగా పెట్టలేమంటూ మహిళా భద్రతపై చేతులెత్తేశారు.పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్‌లో ఐక్యూ ప్రైవేటు మెడికల్ కాలేజీ విద్యార్థినిపై కాలేజీ క్యాంపస్ పరిసరాల్లో జరిగిన సామూహిక అత్యాచారం బెంగాల్‌లో మహిళా భద్రతా వైఫల్యాన్ని మరొకసారి బట్టబయలు చేసింది. ఒరిస్సాకు చెందిన విద్యార్థిని వైద్య విద్యనభ్యసించేందుకు ఆ కాలేజీలో చేరగా ఈ ఘోరం చోటు చేసుకుం ది. శుక్రవారం రాత్రి తన స్నేహితునితో కలిసి డిన్నర్‌కు క్యాంపస్ వెలుపలికి వెళ్లగా విద్యార్థినిని మృగాళ్లు అటకాయించి చేతిలోని ఫోన్‌ను లాక్కొని దగ్గరలోని దట్టమైన చెట్లలోకి బలవంతంగా లాక్కెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టారు. విషయం బయటికి చెబితే తీవ్రమైన పర్యవసానాలు ఉంటాయని దుండగులు బాధితురాలిని భయపెట్టారు. ఫోన్‌ను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా విద్యార్థినిని డిన్నర్‌కు బయటికి తీసుకెళ్లిన యువకుడు మధ్యలోనే పరారయ్యాడని అంటున్నారు. అందుకే అతనిపైనా అనుమానాలు కలుగుతున్నాయి. అత్యాచారంలో ఈ ఫ్రెండ్ పాత్ర తెలియాలంటే పోలీస్ దర్యాప్తు ముమ్మరంగా జరగాలి. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితుల ను కఠినంగా శిక్షించాలని దుర్గాపూర్, కోల్‌కతా, బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. జాతీయ మహిళా కమిషన్ బెంగాల్‌లో మహిళలకు సరైన భద్రత కల్పించాలని మమత ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిరుడు ఆగస్టులో ఆర్‌జి కర్ ఆస్పత్రిలో రాత్రిపూట వైద్య విధుల్లో ఉన్న లేడీ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఉదంతం సంచలనమైంది. ఆందోళనల తో బెంగాల్ రాష్ట్రం అట్టుడికింది. అయినా బెంగాల్లో మమతా బెనర్జీ పాలనతీరు మారలేదు. మహిళలకు రక్షణ కల్పించడం లేదు. అంటే మృగాళ్లకు భయం కలగడం లేదు. దీనికితోడు మమత చేసిన వ్యాఖ్యలు మృగాళ్లకు ఊతమిచ్చేలా ఉన్నాయి. ఏం మాట్లాడాలో కూడా తెలియని బాధ్యతారహిత నాయకులు ఉండడం సిగ్గుచేటు. ఆర్‌జికర్ ఆస్పత్రి వ్యవహారంలో అంతా మాయ జరిగింది. అసలు నిందితులను వదిలేసి ఓ అమాయకుడిని అందులో ఇరికించేశారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగానూ నిరసనలు మిన్నంటాయి. ఈ కేసులో సివిక్ పోలీస్ వలంటీర్ సంజరు రారుకి జీవిత ఖైదు పడింది. అసలు నిందితులను వదిలేశారని నేటికీ బాధితురాలి కుటుంబం పోరాడుతూనే ఉంది. ఆర్‌జి కర్ ఘోరాన్ని మరవకముందే దుర్గాపూర్ దారుణం సంభవించింది. ఈ ఏడాది జులైలో దక్షిణ కలకత్తా లా కాలేజీవిద్యార్థినిపై అత్యాచారం జరిగింది. రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో కాలేజీ క్యాంపస్‌లలో విద్యార్థినులపై జరుగుతున్న వరుస అత్యాచా రాలు విద్యా సంస్థలు,వాటి పరిసరాల్లో భద్రతా చర్యలపై డొల్ల తనాన్ని ప్రశ్నిస్తున్నాయి. పటిష్టమైన భద్రత, నిఘా, అప్రమత్తపు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. బిజెపిని విమర్శిస్తున్న మమతా బెనర్జీ తన ఏలుబడిలో బెంగాల్లో వరుస ఘటనలు జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. అత్యాచారం వంటి దారుణాలు జరిగినప్పుడు ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు బాధ్యతగాఉండాలి. బాధజతులకు న్యాయం జరుగుతుందన్న ఆత్మవి శ్వాసం వారిలో కలిగించాలి. నిందితులను కఠినంగా శిక్షించాలాలి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కానీకుండా హెచ్చరికలు చేయాలి. మహిళలలో భయం పోగొట్టి భరోసా నింపాలి. ఇటువంటి స్పందనను ఒక మహిళా ముఖ్యమంత్రి నుంచి మహిళలు, ప్రజలు ఆశిస్తారు...





# కార్పొరేట్ల గుప్పెట్లో పచ్చని భూములు

**- కర్నూలు జిల్లాలో ఇప్పటికే 20 వేల ఎకరాలు వారి చేతుల్లో**

**- మరో 15 వేల ఎకరాలు కట్టబెట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు**

**కర్నూలు,తెలంగాణ దిశ :** అభివృద్ధి, ఉద్యోగాలు, ఉపాధి పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పచ్చని పంట పొలాలను కార్పొరేట్ల కట్టబెడుతున్నాయి. కర్నూలు జిల్లాలో 2015 నుంచి ఇప్పటికే 20 వేల ఎకరాలు వారి గుప్పిట్లోకి వెళ్లిపోయాయి. మరో 15 వేల ఎకరాలను కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. 2015లో గడివేముల మండలం ఘని, శకునాల గ్రామాల పరిధిలో కర్నూలు అల్ట్రా మెగా సోలార్ పార్క్ పేరుతో ఆరు వేల ఎకరాలను ప్రభుత్వం కేటాయించిం ది. ఈ ప్రాజెక్టును ఒక గిగావాట్స్ ఉత్పత్తి సామర్థ్యంతో ప్రారంభించా రు. అయినా, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వలేదు. డి-పట్టా భూము లనే పేరుతో రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండానే భూములు తీసుకో వాలని ప్రయత్నించింది. దీనికి వ్యతిరేకంగా సిపిఎం, రైతు సంఘాల పోరాటం ఫలితంగా అప్పటి టిడిపి ప్రభుత్వం చివరికి 1,800 మంది రైతులకు ఎకరాకు రూ.4.20 లక్షల చొప్పున పరిహారం అందించింది. ఓర్వకల్లులోని జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. ఈ ప్లాంట్ వల్ల ప్రత్యేక్షంగా 1,100 మందికి, పరోక్షంగా ఆరు వేల మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. రెండు వేల ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఆ ప్లాంట్‌ను నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్నా రు. ఇప్పటి వరకు సుమారు 3,200 మందికి ఉపాధి కల్పించినట్టు చెబుతున్నారు. అదే మండలంలోని నన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో డ్రోన్ హబ్ కోసం సుమారు 300 ఎకరాలను ప్రభుత్వం బలవంతంగా లాక్కొంది. దీని నిర్మాణ పనులకు ప్రధాని మోడీ ఈ నేడు శంకుస్థాపన చేయనున్నారు. 2018లో ఓర్వకల్లు మండలం గుమ్మితం తండా, పాణ్యం మండలం పిన్నాపురం ప్రాంతాల్లో గ్రీన్‌కో పేరుతో ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టుకు ప్రభుత్వం 4,500 ఎకరాలను కట్టబెట్టింది. రైతులు సాగు చేసుకుంటున్న రెండు వేల ఎకరాల్లో పట్టాలు ఉన్న వంద మంది రైతులకు చెందిన 500 ఎకరాలకు మాత్రమే ఎకరాకు రూ.8 లక్షల నుంచి రూ.11 లక్షల వరకూ పరిహారాన్ని అందించారు. ఏళ్ల కాలంగా మరో 300 మంది రైతులు 1500 ఎకరాలు సాగు చేసుకుంటున్నా పరిహారం ఇవ్వలేదు. 2022 సెప్టెంబర్‌లో నంద్యాల జిల్లా కొలిమిగుండ్లలో రామ్‌కో పరిశ్రమను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించినప్పుడు దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. ప్రస్తుతం ఆ సంఖ్యలో ఉద్యోగులు ఉన్నా, వారిలో స్థానికులు 300 మందే. కర్నూలు అల్ట్రా మెగా సోలార్ పార్క్‌కు భూములు ఇచ్చిన రైతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. మొత్తం 1800 రైతు కుటుంబాలు ఉండగా, 25 మంది ఐటిఐ వారికి, పది మంది డ్రైవర్లకు మాత్రమే అందులో ఉద్యోగాలు కల్పించారు. తాజాగా పత్తికొండ మండలం హోసూరు, పెద్దహుల్తి గ్రామాల్లో సోలార్ విద్యుదుత్పత్తి కోసం టాటా పవర్ కంపెనీ రైతుల నుంచి 1800 ఎకరాలను సేకరిస్తోంది. ఆ ప్రాంతంలో రైతులు వేరుశనగ, ఉల్లి, వాము, జొన్న, కొత్తిమీర తదితర పంటలను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మధ్య దళారులు రైతులను మభ్యపెట్టి పంట భూముల ను కారు చౌకగా ప్రయివేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారు. ఇప్పటికే రైతుల నుండి దాదాపు వెయ్యి ఎకరాలకు లీజు ఒప్పందం జరిగినట్లు సమాచారం. ఆలూరు, హొళగుంద, ఆస్పరి, చిప్పగిరి మండలాల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సాయిరాం, పెంటాగాన్, దత్తు, టిజివి గ్రూప్ కంపెనీలు కలిసి ఐదు వేల ఎకరాలను రైతుల నుంచి సేకరిస్తున్నాయి. వాటికి తోడు ఓర్వకల్లు మండలం మీదివేముల, కొమరోలు, పాలకొలను, గుట్టపాడు, పూడిచర్ల గ్రామాల్లో 15 వేల ఎకరాలను రైతుల నుంచి లాక్కొని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఎపిఐఐసి సిద్ధం అవుతోంది.

ఆలూరులో రైతుల నుంచి వ్యతిరేకత: ఆలూరు నియోజకవర్గంలో మనేకుర్తి, హులేబీడు, కమ్మరచేడు గ్రామాల రెవెన్యూ పరిధిలో సోలార్ కోసం 192 ఎకరాల సాగు భూమిని రాష్ట్ర ప్రభుత్వం చేసేందుకు సమాయత్తం అవుతోంది. మనేకుర్తికి చెందిన రైతుల నుండి 94.64 ఎకరాలు, హులేబీడు గ్రామానికి చెందిన 82.11 ఎకరాలు, కమ్మరచేడు గ్రామానికి చెందిన 15.016 ఎకరాలు భూసేకరించాలని నిర్ణయించింది. 60 మంది రైతులు భూములు ఇవ్వబోమని తేల్చి చెబుతున్నారు. ఆలూరు మండలం మనేకుర్తిలో సోలార్ గ్రిడ్ కోసం సేకరించే భూమికి తొలుత ఎకరాకు రూ.6 లక్షల పరిహారం ఇస్తామన్నారు. తర్వాత దాన్ని రూ.12 లక్షలకు పెంచారు. తాజాగా రూ.18లక్షలు ఇస్తామనిఅంటున్నారు. అయినా, సరే మా భూములు ఇస్తే తమకు ఆధారం లేకుండా పోతుందని, భూములను ఇచ్చేదే లేదని రైతులు తేల్చి చెబుతున్నారు.

# రోడ్లు బాగుపడేదప్పుడు

**నిజామాబాద్,తెలంగాణ దిశ :** మండలంలోని రహదారులు గుంతల మాయంగా మారడంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పదర ప్రధాన రహదారితోపాటు మద్దిమడుగు వరకు ఎక్కడ పడితే అక్కడ గుంతలు పడి యమ లోకానికి ద్వారాలుగా ఉన్నాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా రహదారుల మరమ్మత్తు పనులపై పట్టించుకోలేకపోవడం దురదృష్టకరం.. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మండల పర్యటనకు వచ్చినప్పుడల్లా ఈ రహదారుల గుండానే ప్రయాణం చేస్తున్నా కనీసం పట్టించుకోకపోవడం గమనార్హం. కోతులు పడిన ఈ రహదారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు గోతుల్లో పడి తీవ్రంగా గాయపడిన సంఘటనలు అనేకం. వర్షపు నీరు నిలిచి ఉండడంతో గోతులు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్న పరిస్థితి.గత ప్రభుత్వ మాజీ ఎమ్మెల్యే ఎన్నోసార్లు హామీలు ఇచ్చి ఏ రోడ్డు కూడా మరమ్మ తులు చేయలేకపోయారనే విమర్శలు ఉన్నాయి. పదర నుండి మద్దిమడుగు వరకు డబల్ రోడ్డు వేయాలని ప్రయాణికులు, గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు. కొంతకాలంగా గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులు బిటిగా మార్చకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పూర్తిగా మట్టి రోడ్లు కావడం అధిక వర్షాలు కురుస్తుండడంతో దారులన్నీ దెబ్బతిని రాకపోకలకు వీల్లేని విధంగా మారాయి. అదే మార్గాల్లో భారీ వాహనాలు సైతం వెళ్తుండడంతో నిత్యం వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ప్రమాదాల బారిన పడుతున్నారు.అధిక మంది పాడి రైతులు ఉదయం సాయంత్రం రాకపోకలు చేస్తుండడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు నియోజకవర్గ సరిహద్దు గ్రామాల పరిస్థితి అధ్వానంగా మారింది. నియోజకవర్గ ఎమ్మెల్యే స్పందించకపోవడంతో ఎన్నో ఏళ్లుగా మట్టి దారిలో దర్శనమిస్తున్నాయి. నిత్యం గతుకుల రోడ్డులోని వాహనదారులు రాకపోకలు చేస్తున్నారు. అధికారులు ప్రజా ప్రతి నిధులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లోని మట్టి దారులను బీటీ దారుల మార్చాలని ప్రజలు కోరుతున్నారు.


# 22 ఏ కిందకు ఎకరాల భూమి

## అమ్మకోలేరు..వాడుకోలేరు

**ఏలూరు,తెలంగాణ దిశ :**కొరందరికీ ఎకరాల కొద్దీ భూమి ఉంది. కానీ ఏదైనా అత్యవసం అయితేనో.. ఆడబిడ్డకో ఇవ్వలేరు.. వారసులకు పంచలేరు. చుట్టూ నీరున్నా.. తాగడానికి పనికి రాదు అన్న చందంగా ఉంది వారిపరిస్థితి. ఎకరాల కొద్దీ భూములున్నా అవన్నీ 22ఎ(నిషేధిత ఆస్తుల) జాబితాలో ఉండటంతో.. ఇటు అమ్ముకోలేక.. అటు వారసుల కు పంచలేక భూ యజమానులు నరకం చూస్తున్నారు. అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధుల భూములు చేతులు మారినా.. గత ప్రభుత్వం ఫ్రీహోల్డ్‌లో పెట్టి అమ్మకాలు ఆపేసింది. సుమారు 15 వేల ఎకరాల భూములు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి. భూమి ఉంటే మనిషికి కొండంత భరోసా. ఎంత పెద్ద కష్టం వచ్చినా సరే.. తీర్చుకోవచ్చు అనే ధీమా ఉంటుంది. చిన్న చిన్న అక్కర్లకు అయితే భూమిని తాకట్టు పెట్టి రుణం పొందవచ్చు. పెద్ద సమస్య వస్తే.. భూమిని అమ్ముకుని కష్టం నుంచి బయపడవచ్చు. ఆడబిడ్డ పెళ్లికి కట్నంగా కూడా ఇవ్వొచ్చు. భూమి ఉంటే మనిషికి తల్లి దగ్గర ఉన్నంత భరోసా ఉంటుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే రైతులది విచిత్రమైన పరిస్థితి. వారందరి పేరు మీద వేల ఎకరాల భూములున్నా.. వారికి అక్కరకు రాకుండా పోతున్నాయి. పోని వారసులకు పంచుదామా అంటే దానికి వీలు లేకుండా ఉంది. అసలేంటి సమస్య అంటే..పశ్చిమ గోదావరి జిల్లాలోని చాలా మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. వారి పేరు మీద ఎకరాల కొద్దీ భూములున్నా.. ఇటు ఆర్థిక అవసరాలకు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేని దుస్థితిలో ఉన్నారు. కారణం వారి భూములు 22ఎ జాబితాలో ఉండటం. అదేలా జరిగింది అంటే.. ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్స్ ఈ జాబితాలోకి వస్తాయి. ఈ భూములను అమ్ముకోలేరు.. వారసులకు పంచలేరు.మండలంలో అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గతంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధులు, సైనికులకు కేటాయించిన భూములను కొందరు అమ్ముకున్నారు. ఈ భూములు పలుమార్లు చేతులు మారాయి. అయితే గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఈ భూములను ఫ్రీహోల్డ్‌లో పెట్టింది. వాటి అమ్మకాలు, కొనుగోళ్లను నిలిపివేసింది. ఈ భూములకు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, అడంగల్ పత్రాలు, పాస్‌పుస్తకాలు వంటివి ఉన్నా సరే.. పాలకుల నిర్ణయాల వల్ల సంవత్సరాల తరబడి ఇబ్బంది పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అయినా తమ సమస్యను పరిష్కరిస్తుందని వారు ఆశించారు. కానీ రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. ఈక్రమంలో తాజాగా పెదవేగి మండలానికి చెందిన కొందరు.. కోర్టు అనుమతితో భూములను రిజిస్టర్ చేయించుకున్నారు. అయితే ఈ సమస్య ఎదుర్కొంటున్న అందరూ ఇలా కోర్టుకు వెళ్లడం సాధ్యం కాదు. కనుక ప్రభుత్వమే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.పెదవేగి మండలంలోనే అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటుంది. ఈ భూముల సమస్యలను పరిష్కరించాలని బాధితులు పీజీఆర్ఎస్‌లోనూ విన్నవించుకున్నారు. అయినా ప్రయోజనం లేదని తెలుస్తోంది. ఈ భూములపై ప్రతి వారం కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. సరైన పత్రాలు ఉన్న భూములను ఈ జాబితా నుంచి తొలగిస్తామని వెల్లడించారు. వాటి క్రయ, విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నామని.. ఈ మేరకు తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చామని వారు పేర్కొన్నారు


**2061 నాటి ఒత్తిడికి తగ్గట్టుగా**

# రెడీ అవుతున్న బెజవాడ రైల్వేస్టేషన్



**విజయవాడ,తెలంగాణ దిశ :** విజయవాడ రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. ఇకమీదట ఈ స్టేషన్‌లో విమానాశ్రయం తరహా సౌకర్యాలు అందు బాటులోకి రానున్నాయి. రానున్న 30 ఏళ్ల ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ని అభివృద్ధి చేయబోతున్నారు. నీతి ఆయోగ్ ఈ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో చేపట్టే ఈ ప్రాజెక్టుతో స్టేషన్ రూపురేఖలే మారిపోనున్నాయి. స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెరగడమే కాక.. లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించబోతున్నారు. భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధానమైన రైల్వే స్టేషన్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది. దీనిలో భాగంగా విజయవాడ రైల్వే స్టేషన్ రూపురేఖలు మార్చేందుకు సిద్ధమయ్యింది. వందల కోట్లరూపాయల నిధులు వెచ్చించి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. రానున్న 30 ఏళ్ల పాటు ప్రయాణికులు అవసరాలు తీర్చేలా స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. పీపీపీ విధానంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈక్రమంలో రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెంచనున్నారు. ఆ వివరాలు..కేంద్రం ప్రభుత్వం చొరవతో.. విజయవాడ రైల్వేస్టేషన్‌ను విమానాశ్రయానికి ధీటుగా అభివృద్ధి చేయనున్నారు. వచ్చే 30 ఏళ్లలో ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ను ఆధునికీకరించనున్నారు. ఈ అభివృద్ధి పనులకు తాజాగా నీతి ఆయోగ్ ఆమోదం తెలిపింది. ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈమేరకు రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ పనుల టెండర్లకు సంబంధించి తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. డిసెంబర్ 31 లోపు టెండర్లు దాఖలు చేయాలని తెలిపింది.ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్‌లో రోజుకు లక్ష నుంచి 2 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే మరో 30 ఏళ్లలో అనగా 2061 నాటికి ప్రయాణికుల సంఖ్య 4-5 లక్షలకు చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా స్టేషన్‌ను తీర్చిదిద్దనున్నారు.ప్రస్తుతం రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వైపు మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. త్వరలోనే పశ్చిమ వైపు కూడా రైల్వే స్టేషన్‌ను విస్తరించనున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా వన్‌టౌన్ వైపు 2, 3 అదనపు ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. దీంతో పాటు.. ప్రస్తుతం ఆర్ఈ కాలనీలో ఉన్న రైల్వే క్వార్టర్స్‌ను తొలగించి.. ఆ స్థలాన్ని కూడా అభివృద్ధికి వాడుకోనున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. ఇక్కడ విమానాశ్రయంతో సమానమైన సౌకర్యాలు కల్పించనున్నారు.విజయవాడ స్టేషన్ 84 వేల చదరపు మీటర్లలో ఉంటుంది. ఆధునీకికరణలో భాగంగా రైల్లే స్టేషన్లో కొత్తగా 2, 3 ప్లాట్‌పారాలు రానున్నాయి. లిఫ్టుల సంఖ్య 20కి పెరగనుండగా.. ఎస్కలెటర్ల సంఖ్య 15కు పెరగనుంది. 3 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్నారు. ఇందుకు గాను సుమారు రూ.661.11 కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు.ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఈ ఆధునికీకరణ ముఖ్య ఉద్దేశ్యం అంటున్నారు అధితకారులు. స్టేషన్‌ను మరింత విశాలంగా, ఆధునికంగా మార్చడం ద్వారా ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచాలని రైల్వే అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మార్పులతో విజయవాడ రైల్వేస్టేషన్ ఒక ప్రధాన రవాణా కేంద్రంగా రూపుదిద్దుకోనుంది.

# ఆక్రమణలు తొలగించిన హైడ్రా



**రాజేంద్రనగర్,తెలంగాణ దిశ :** సర్కిల్ పరిధిలోని బద్వేల్, ఉప్పర్ పల్లి గ్రామాల్లోని జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2లలో ఆక్రమణలకు గురైన 4 పార్కు స్థలాలకు హైడ్రా విముక్తి కల్పించింది. 19878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ.139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ పేరుతో హుడా అప్రూవల్ తో ఏర్పాటు చేసిన జనచైతన్య లేఔట్ లో పార్కులు కబ్జాకు గురి అవుతున్నాయని హైడ్రా ప్రజావాణిలో ఫిర్యా దులు అందాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జాలు జరిగినట్టు హైడ్రా నిర్ధారించింది. ఈ మేరకు కబ్జాలను తొలగించింది. ప్రహరీలు నిర్మించుకొని వేసిన షెడ్డులను , రూమ్ లను హైడ్రా తొలగించింది. 3 వేలు, వెయ్యి గజాలు, అయిదు వందల గజాల చొప్పున ఆక్రమించి నిర్మించిన షెడ్డులను నేలమట్టం చేసింది. ఆక్రమణల తొలగింపు తర్వాత వెను వెంటనే ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టింది.

# నిరుపేద మహిళకు చేయూత..

**కమ్మర్ పల్లి,తెలంగాణ దిశ :**మండల కేంద్రానికి చెందిన నిరుపేద మహిళ సంపంగి మాధురికి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ అందజేసినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లుక్క గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాధురి భర్త బాలరాజ్ మరణించడంతో ఇద్దరు పిల్లలను పోషిస్తూ కుటుంబ భారాన్ని మోస్తుందని తెలిపారు. స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా ఇలాంటి మహిళలకు ఇస్తే స్వయం ఉపాధి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించడంలో ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గంగాధర్, కోశాధికారి తెడ్డు రమేష్, ఉపాధ్యక్షుడు సున్నం మోహన్, కార్యవర్గ సభ్యులు నోముల నరేందర్, చింత ప్రదీప్, సుంకరి విజయ్, తదితరులు పాల్గొన్నారు.




# ముంచుకొస్తున్న మరో మహమ్మారి

టోక్యో, : కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సంక్షోభం పొంచి ఉంది. జపాన్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారిని ప్రకటించింది. వాస్తవానికి ఆ దేశంలో ఫ్లూ కేసుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది.

అందువల్ల ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి మొదటి నుండి చర్యలు ప్రకటించారు. జపాన్‌లో 4,000 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. చాలా చోట్ల పాఠశాలలు మూసివేశారు. జపాన్‌లో ఫ్లూ రోగులు కొత్త కాదు, కానీ ఈసంవత్సరం వారు పెరిగే సీజన్ కంటే చాలా ముందుగానే సమస్య తలెత్తింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వ్యాప్తి సాధారణం కంటే ఐదు వారాల ముందుగానే వచ్చింది, ఇదిఆసియా అంతటా వైరస్ వ్యాప్తి నమూనాలో మార్పును సూచిస్తుంది.ముందు జాగ్రత్త చర్యగా వీలైనంత త్వరగా టీకాలు వేయించుకోవాలని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పౌరులను కోరింది. ఈ కేసుల ప్రారంభ పెరుగుదల ఆసుపత్రి వ్యవస్థలపై ఒత్తిడిని కలిగిస్తుందని వైద్యులు హెచ్చరించారు. దీనిని కాలానుగుణ ఫ్లూ వ్యాప్తి అని పిలుస్తున్నప్పటికీ, దాని తీవ్రత, సమయం భారతదేశంతో సహా ఇతర దేశాలకు హెచ్చరిక గంటలు లేవనెత్తాయి. ఎందుకంటే శీతాకాలం సమీపిస్తోంది, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి. అధికారుల ప్రకారం జపాన్‌లోని 47 ప్రిఫెక్చర్లలో 28 చోట్ల కేసుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా టోక్యో, ఒకినావా, కగోషిమాలో మరిన్ని కేసులు కనుగొన్నారు. అక్కడ 130కి పైగా పాఠశాలలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు తాత్కాలికంగా మూసివేశారు. వైద్యుల ప్రకారం ఈ సంవత్సరం వ్యాప్తి అనేక కారణాల వల్ల మరింత తీవ్రంగా మారింది. ఇందులో ఫ్లూ వైరస్ విభిన్న జాతి కూడా ఉంది, ఇది మునుపటి కంటే శక్తివంతమైనదని చెబుతారు. అలాగే కోవిడ్-19 మహమ్మారి సమయంలో సంవత్సరాల తరబడి తక్కువ సంపర్కం కారణంగా రోగనిరోధక శక్తిలో హెచ్చుతగ్గులు కూడా కేసుల సంఖ్య పెరగడానికి ఒక కారణం. అదనంగా క్రమరహిత వాతావరణం కూడా వైరస్ వ్యాప్తిని పెంచుతోంది. వైద్యులు కూడా దీనికి కారణం ఫ్లూకు వ్యతిరేకంగా టీకాలు వేయడం తగ్గడమేనని ఆపాదించారు.

మహమ్మారి తర్వాత చాలా మంది నిర్లక్ష్యంగా మారారు, వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడానికి సమయం తీసుకోరు, దీనివల్ల వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రస్తుతానికి ఇది జరిగే అవకాశం లేదు. ఎందుకంటే ఇది సీజనల్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారి ఇది ప్రధానంగా ఊ3ఔ2 అనే జాతి వల్ల వస్తుంది, దీనిని అధ్యయనం చేశారు. అలాగే శాస్త్రవేత్తలు ఇది కచ్చితంగా ఒక హెచ్చరిక అని అంటున్నారు. అందువల్ల నిరంతర పర్యవేక్షణ, టీకాలు వేయడం చాలా అవసరం. వృద్ధులు, పిల్లలు, ఇప్పటికే అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు టీకాలు వేయించుకోవాలని వైద్యులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు.

# బ్యాటరీ దొంగల అరెస్ట్..!



నర్సంపేట: నర్సంపేట నియోజకవర్గంలో వరుసగా జరుగుతున్న బ్యాటరీ దొంగతనాలకు నర్సంపేట పోలీసులు చెక్ పెట్టారు. నర్సంపేట, ఖానాపురం, చెన్నారావుపేట సహా పలు మండలాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను పోలీసులు పథకం ప్రకారం పట్టుకున్నారు. ఏసీపీ రవీందర్ రెడ్డి దీనికి సంబంధించి ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. పాలకుర్తికి చెందిన గుంజే సంపత్, ప్రశాంత్, జఫర్ ఘడ్ కి చెందిన గండికోట మహేష్, బోసు సాంబరాజు అనే నలుగురు వ్యక్తులు గ్రూప్‌గా ఏర్పడ్డారు. సులువుగా డబ్బులు సంపాదించాలన్న లక్ష్యంతో రాత్రిళ్ళు సోలార్ లైట్లలో గల బ్యాటరీలు దొంగతనం చేయాలని పథకం వేశారు. దీనికి తగ్గట్టుగా ఓ ఆటోను కిరాయికి మాట్లాడుకుని దొంగతనాలకు పాల్పడ్డారు. గత మూడు నెలలుగా నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి, దాసరిపల్లి, బాంజీపేట, రాజేశ్వర రావుపల్లి, ఇటుకాలపల్లి, ఆకుల తండా, భోజ్య నాయక్ తండా, మాదన్నపేట, నాగుర్లపల్లి, మహేశ్వరం గ్రామాల్లో బ్యాటరీలను దొంగతనం చేశారు. వీటితో పాటుగా ఖానాపురం మండలం లోని దబ్బీర్ పేట స్కూల్ లో, చెన్నారావుపేటలో సైతం వీళ్ళు దొంగతనం చేసినట్లు ఏసీపీ తెలిపారు. నిందితుల నుంచి 38 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 2 లక్షల 25 వేలు ఉన్నట్లు తెలిపారు.

కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుల్ నాగరాజు..: నర్సంపేట డివిజన్ లో వరుస బ్యాటరీ దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో నర్సంపేట పోలీసులు ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలో టీం ఏర్పాటు చేశారు. మొదటగా చంద్రయ్య పల్లి గ్రామంలో బ్యాటరీ దొంగతనం చోటు చేసుకుంది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఓ ఇంటి సీసీ కెమెరాల్లో అనుమాస్పద వ్యక్తులను గమనించిన కానిస్టేబుల్ నాగరాజు ఆ వైపుగా విచారణ మొదలు పెట్టినట్లు ఏసీపీ తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తూ నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచినట్లు తెలిపారు. గత నెలలో జరిగిన బంగారు షాపులో దొంగతనం చేసిన ఐదుగురు దొంగలను పట్టుకోవడంలోనూ నాగరాజు ప్రతిభ చూపెట్టినట్లు ఏసీపీ తెలిపారు. ఈ నేపథ్యంలో సదరు కానిస్టేబుల్ నాగరాజుకి రివార్డును సైతం అందజేశారు.

# స్వతంత్ర పాలస్తీనాతోనే!



మరుభూమిగా మారిన గాజాలో ఇప్పుడిప్పుడే ప్రశాంతత నెలకొంటోంది. గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ ప్రతిపాదించిన 20 అంశాల శాంతి ప్రణాళిక తొలి దశ అమలులోకి రావడంతో స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇరుపక్షాలు బందీలను విడిచిపెట్టడంతో వారి కుటుంబాలతోపాటు ప్రజల్లోనూ కొంత ఉపశమనం కనిపిస్తోంది.

పాలస్తీనా భూభాగంపై పశ్చిమ దేశాల మద్దతుతో ఏర్పడిందే ఇజ్రాయిల్. 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గాజాపై అది పాల్పడిన బీభత్సం, విధ్వంసం ఈ శతాబ్దంలో మరెక్కడా చోటుచేసుకోలేదు. 67,682 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో చిన్నారులే 20,179 మంది. 28 వేల మంది మహిళలు, బాలికలు ప్రాణాలు కోల్పోయారు.

ఇంతటి మారణహోమానికి, విధ్వంసానికి పాల్పడిన ఇజ్రాయిల్‌కు ప్రధాన మద్దతుదారు అయిన ట్రంప్ శాంతి ప్రతిపాదన ఆధారంగానే హమాస్, ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. పరస్పరం బందీలను విడిచిపెట్టాయి. గాజా నుంచి కొంతవరకూ దళాలు వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో ఇజ్రాయిల్ తన పాత బుద్ధి చూపించుకుంది. తాజాగా, మరో తొమ్మిదిమంది పాలస్తీనియన్లను పొట్టనపెట్టుకోవడం దాని ఉన్మాదానికి నిదర్శనం. పాలస్తీనా ప్రజల సమస్య పరిష్కారమైతేనే గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో ప్రశాంతత నెలకొంటుంది. 1967 నాటికి 78 శాతం భూభాగాన్ని ఆధీనంలోకి ఇజ్రాయిల్ తెచ్చుకుంది. కొత్తగా స్వాధీనం చేసుకున్న 22 శాతం భూభాగాన్ని ఖాళీ చేయాలని ఐరాస అనేక తీర్మానాలు చేసిన బుట్టదాఖలు చేసిన చరిత్ర టెల్ అవీవ్‌ది. పాలస్తీనా ప్రజలతో చర్చల అనంతరం 1993, 1995లో చేసుకున్న ఓస్లో ఒప్పందాల అమలుకూ మోకాలడ్డింది. గత రెండేళ్ల మారణహోమంతో ఇజ్రాయిల్ రక్తపిపాసిగా ప్రపంచ ప్రజల మనసుల్లో ముద్రపడిపోయింది. అమెరికా సహా ప్రపంచ దేశాల్లో నిరసనలు పెల్లుబికాయి. ఇంతకాలం వత్తాసు పలికిన పశ్చిమ దేశాలుసైతం స్వతంత్ర పాలస్తీనా పల్లవి అందుకునేంతగా ఒత్తిడి పెరిగిపోయింది. మొదట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్న ట్రంప్ అందువల్లే శాంతి ప్రణాళిక పల్లవి అందుకున్నారు. ప్రణాళికలో పాలస్తీనా ప్రజల ఆకాంక్ష, ప్రపంచ ప్రజానీకం మద్దతు పొందిన స్వతంత్ర పాలస్తీనాకు ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడం దారుణం.

తాజా ప్రణాళికపై ప్రపంచ దేశాల నేతల సమక్షంలో ట్రంప్ ఆర్భాటంగా సంతకాలు చేసినా, ఇజ్రాయిల్ ప్రధాని సాకులు చెప్పి ఎగ్గొట్టారు. స్వతంత్ర పాలస్తీనాకు మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్ తదుపరి ప్రణాళికలను ఎలా అమలు చేస్తుందో చూడాలి. హమాస్ ఇప్పటికీ ప్రజల్లోనే ఉంది. ఇజ్రాయిల్ వైఖరి చూస్తే దాని మారణహోమం ఆగినా, ముగియలేదనేది స్పష్టం. మధ్య ప్రాచ్యం అంతా ఇజ్రాయిల్ రేపిన మంటలే! తనపై దాడులపై ఖతార్ కన్నెర్ర చేయడంతో నెతన్యాహుతో ట్రంప్ క్షమాపణ చెప్పించాల్సి వచ్చింది. అమెరికాతో మిత్రదేశాలుగా ఉన్న ఇతర దేశాలు తమ భద్రతపై ఆందోళనతో ఉన్నాయి. 'ఆకాశం నిర్మలంగా ఉంది. తుపాకులు మూగబోయాయి. సైరన్లు ఆగిపోయాయి. ఎట్టకేలకు ప్రశాంతంగా ఉన్న పవిత్ర భూమిలో సూర్యుడు ఉదయించాడు' అంటూ ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ట్రంప్ చేసిన ప్రసంగాన్ని అక్కడి ఎంపీలే అడ్డుకున్నారు. స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు చేయాల్సిందేనని ప్లకార్డులు చూపారు. ఇన్నేళ్లు రక్తపాతాన్ని స్పాన్సర్ చేసి ఇప్పుడు శాంతి వచనాలు చెబుతున్న ట్రంప్%ాా% ఇకనైనా పక్షపాతంతో కాకుండా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు బాటలు వేస్తేనే%ాా% శాంతి నెలకొంటుంది. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాల్లా%ాా% తుంగలో తొక్కకుండా ఇజ్రాయిల్‌ను అడ్డుకోవాల్సిన బాధ్యత అమెరికాదే. మరోసారి దూకుడుకు, దురాక్రమణకు పాల్పడకుండా నివారించేలా ఒత్తిడి చేయాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపైనా ఉంది. పాలస్తీనా భూభాగాల ఆక్రమణకు స్వస్తి చెప్పి, ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాలను అమలు చేయాల్సిన బాధ్యత ఇజ్రాయిల్‌ది. 1967కి ముందునాటి సరిహద్దుల ప్రాతిపదికన జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటైతేనే న్యాయమైన, శాశ్వతమైన శాంతి నెలకొంటుంది.



# పిడిఎఫ్ బియ్యం గుర్తించేందుకు

# 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లు

**విజయవాడ,తెలంగాణ దిశ :** రాష్ట్రంలోని వేర్వేరు పోర్టుల ద్వారా పిడిఎఫ్ బియ్యం.. విదేశాలకు తరలిపోతోంది. పౌరసరఫరాల అధికారుల తనిఖీల్లో అనేక సందర్భాల్లో ఈ విషయం బయటపడింది. కేసులు కూడా పెట్టారు. కాకినాడ పోర్ట్‌లో రేషన్ బియ్యంవ్యవహారంలోసిట్ ఎంక్వ యిరీ కూడా నడుస్తోంది. ఇక విశాఖ పోర్టు నుంచి కూడా బియ్యం విదేశాలకు తరలిపోతుందనేది పౌరసరఫరాల శాఖగట్టిగా నమ్ముతుంది. ఇటీవల తరలించేందుకు గోడౌన్లో సిద్ధంగా ఉంచిన బియ్యన్ని కూడా అధికారులు గుర్తించారు. ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ ను మరింత పటిష్టం చేశారు. నిఖీ చేస్తున్న సమయంలో ఆ బియ్యంపై అనుమానం వస్తే వాటిని ల్యాబ్ కు పంపి పరీక్షలు చేసిన తర్వాత మాత్రమే వాటిపై ఒక నిర్ధారణకు రావాల్సి ఉంటుంది. ఆ రిపోర్టు వచ్చేలోగా ఈ రవాణా సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయి అనేది..గతంలో అనేకమందిఎగుమతిదారులు పౌరసరఫరాల మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే.. వాటిని అధిగమించేందుకు ప్రభు త్వం సంస్కరణలు తీసుకువచ్చింది.. బియ్యం పై అనుమానం వచ్చిన వెంటనే చెక్ చేసి అప్పటికప్పుడు నిర్ధారించుకునేలా ఓ సరికొత్త ప్రణాళికనూ సిద్ధం చేసింది ప్రభుత్వం. పౌరసరఫరాల శాఖ ప్రత్యేక మొబైల్ ర్యాపిడ్ కిట్లను రంగంలోకి దింపింది. 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లను సిద్ధం చేసింది. వాటిని పౌరసరఫరాల శాఖ అధికా రులకు నుంచి ఎన్ఫోర్స్మెంట్ పటిష్టం చేసేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్..పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకుఅందిస్తున్నందని.. ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిట్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియంథయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే.. ఈ ద్రావణాలు ఆ బియ్యంపై చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని.. బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు. గతంలో అయితే అక్రమ బియ్యం పట్టుకున్న తర్వాత ల్యాబ్ కి పంపించడం వలన సమయం ఎక్కువగా తీసుకోవడం కోర్టులో నిరూపణ కష్టమయ్యేదని.. ఈ రాపిట్ కిడ్స్ వల్ల వెంటనే గుర్తించడానికి.. సీజ్ చేయడానికి వీలు కలుగుతుందన్నారు మంత్రి. ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని.. అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నామన్నారు. బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖ పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే అవి పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. ఈ చెక్ పోస్ట్ లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయని.. 33 మంది సిబ్బందిని నియమించామని మంత్రి తెలిపారుకాకినాడ పోర్టులో గతంలో జరిగిన అక్రమ రవాణా జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు.. వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టుల నుండి అక్రమ రవాణా జరగకూడదని.. అందుకే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 4 కోట్ల 42 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు అందించడం జరిగిందని, 89% మంది వీటి ద్వారా రైస్ తీసుకుంటున్నారని తెలుస్తుందన్నారు. వినియోగదారులకు బియ్యం సంబంధించిన సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్రంలోని 29,752 చౌక ధర దుకాణాలలో ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 5 లక్షల 35 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుంటే.. ఈ ప్రభుత్వం గత 14 నెలలో 245 కోట్ల విలువైన 5 లక్షల 65 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 230 క్రిమినల్ కేసులు పెట్టామని.. కోర్టులలో విచారణ జరుగుతుందన్నారు. విశాఖపట్నం లో కూడా అలాంటి బియ్యం అక్రమ రవాణా జరగకుండా కంటైనర్ పోర్టు సందర్శించి సమావేశాలు నిర్వహించి హెచ్చరించడం జరిగిందన్నారు. న్యాయంగా, సక్రమంగా జరిపే వ్యాపారానికి ఆటంకాలు కలుగకుండా సహకరిస్తామని అప్పుడే తెలిపామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తామని కఠినంగా కూడా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు. పోర్టిఫైడ్ రైస్ అంటే 100 కేజీల బియ్యం లో ఒక కేజీ మల్టీ విటమిన్ మిక్స్, ఐరన్ తో కూడిన రైస్ కలుపుతారని.. అన్నారు పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్. వీటి పై ప్రజల్లో ప్లాస్టిక్ బియ్యం అనే అపోహ ఉన్నదని, నిజానికి బియ్యాన్ని పిండి చేసి దానిలో దాన్లో మల్టీ విటమిన్ మిక్స్ కలుపుతారన్నారు. ఇది సాధారణ బియ్యం కంటే పోషక విలువలు కలిగిన ఆహారం అని ఆయన పేర్కొన్నారు.

# తండ్రిని చంపి పొలంలో పాతిపెట్టిన కొడుకు..

## వెలుగులోకి సంచలన విషయాలు!?




**భైంసా,తెలంగాణ దిశ :** కన్న తండ్రిని తనయుడు చంపిన ఘటన నిర్మల్ జిల్లా తానూరు మండలం లో చోటుచేసుకుంది. ఈ మేరకు బైంసా పట్టణంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల వివరాలు వెల్లడించారు. నిర్మల్ జిల్లా తానూరు మండలం ఎల్వి గ్రామంలో ఆగస్టు 31న వన్నేవాడ్ లక్ష్మణ్ మిస్ అయ్యాడనీ కుటుంబీకులు తానూరు పి.ఎస్ లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ పిర్యాదును అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్,సి. ఐ మల్లేష్,ఎస్సై లు జుబేర్, పెర్సిస్,అశోక్ లు చాకచక్యంగా వ్యవహరించి తనయుడే(మైనర్) తండ్రిని హత్య చేశాడని నిర్ధారించారని పేర్కొన్నారు. వాళ్ల పెంపుడు కుక్కే తమ పొలంలో మృతదేహాన్ని పాతిపెట్టిన స్థలాన్ని గుర్తు పట్టిందన్నారు. కొడుకుని లక్ష్మణ్ సరిగ్గా చదువు రాదని, పని సరిగ్గా రాదని తిడుతూ ఉండేవాడని, ఈ నేపథ్యంలోనే వాళ్ల పొలంలో గొడ్డలితో కొట్టి హత్య చేసి, గడ్డపారతో గుంత తవ్వి గోన సంచులలో పెట్టి, పూడ్చి వేశారని పేర్కొన్నారు. ఈ కేసును చేధించడంలో సహకరించిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# స్కూల్ బస్సులు బంద్ చేయకండి సార్..!

**ఊట్కూర్,తెలంగాణ దిశ :** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని మైక్ పట్టుకొని చెప్పే ప్రజాప్రతినిధులు, అధికారులు రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాఠశాల పిల్లల బస్సులు బంద్ చేసి రాజకీయ నాయకుల మీటింగులకు, ముఖ్యమంత్రి సభలకు బస్సులు పంపడం వలన స్కూల్ పిల్లలతో పాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఈ సంప్రదాయం కొనసాగిస్తూ రాగా.. ప్రస్తుత ప్రభుత్వం కూడా ముగింపు పలికి విద్యార్థులకు న్యాయం చేస్తారనుకుంటే వారు కూడా అదే మార్గం పాటిస్తూ విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆయన ఆరోపించారు. గురువారం కర్నూలు లో జరగబోయే ప్రధానమంత్రి మీటింగ్‌కు నేడు మధ్యాహ్నం బస్సులు పంపాలని పలువురు చెప్పినట్లు తెలిపారు. బస్సులు నిలిపివేయడంతో బిజ్వార్, అవుసలోని పల్లి, పెద్దజట్రం స్కూల్ పిల్లాలు 9 కిమీ నడుచుకుం టూ వెళ్ళి ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలు, రాజకీయ నాయకుల మీటింగులు నిర్వహిస్తే గ్రామాలకు వెళ్లే బస్సులు బంద్ అవుతున్నాయని విద్యార్థులకు తెలియజేశారు. నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు ప్రైవేటు వాహనాలు ఆపే క్రమంలో ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు అని ప్రశ్నించారు.



# ఇది చెరువు కాదు.. పాఠశాలే.. స్కూల్లో చేరిన వర్షపు నీరుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

**మణుగూరు,తెలంగాణ దిశ :** ఇక్కడ ఉన్న నీటిని చూసి చెరువు అనుకుంటే మీ పొరపాటే. ఎందుకంటే ఇది చెరువు కాదండోయ్ ప్రభుత్వ పాఠశాల. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలం అరుంధతి నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల. ఇటీవల కురిసిన వర్షాలకు వరదంతా పాఠశాలలో చేరింది. దీంతో పాఠశాలలోకి వెళ్లే పరిస్థితి లేదు. దీంతో విద్యార్థులను పాఠశాలకు ఎదురుగా ఉన్న చిన్న రేకుల షెడ్డు కింద కూర్చోబెట్టారు. మెయిన్ రోడ్డు పక్కనే అలా కూర్చోబెట్టడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా పాఠశాల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే నాథుడే లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వింత ఏమిటంటే ఈ పాఠశాల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇంటి ఎదురుగానే ఉండడం.అయినా సరే ఆయన సమస్యను పట్టించుకోవడం లేదని ఇంకా ఎన్నాళ్లు మా పిల్లలు ఇబ్బందులు ఎదురుకోవాలని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించకుంటే ఎమ్మెల్యే పాయం ఇంటి ముందు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నారు. దీంతో వెంటనే ఎంఈఓ స్వర్ణ జ్యోతి, పంచాయతీ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. మోటార్ల ద్వారా స్కూల్లో చేరిన వరద నీటిని తొలగించారు. ఎన్నిసార్లు వరద వచ్చినా



మోటార్లతో తోడేస్తున్నారని సమస్య మాత్రం పరిష్కరించడం లేదని, వరదల వల్ల పాఠశాలలో పాములు చేరి తమ పిల్లలు భయాందోళన చెందుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# సినిమా..

## ఓటీటీలో ఓజి మూవీ




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ చిత్రం 'ఓజి సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటించగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలాన్ గా నటించాడు. డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమా భారీ అంచనాలమధ్య సెప్టెంబరు25న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ అయింది. ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతూ ఇంకా థియేటర్స్ లో రన్ అవుతోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా రూ. 310 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇంతటి సంచనాలు సృష్టించిన ఓజి ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈసినిమా డిజిటల్ రైట్స్ ను రిలిజ్ కు ముందే భారీ ధరకు కొనుగోలు చేసింది ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్. ఇప్పుడు తమ ఓటిటీలో స్ట్రీమింగ్ చేసేందుకు డేట్ ఫిక్స్ చేసింది. ఈ నెల నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు రానుంది ఓజి. 28 రోజుల థియేటర్ రన్ తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్‌కు వస్తోంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడతో పాటు హిందిలోను డిజిటల్ రిలీజ్ కాబోతుంది. థియేటర్స్ లో సంచలనం సృష్టించిన ఈ సినిమా క్షిలో ఎలాంటి వ్యూస్ రాబడుతుందో చూడాలి.

## వైల్డ్ కార్డ్ ఎంట్రీలతో హౌస్‌లో ఘర్షణలు..



బిగ్ బాస్ తెలుగు 9వ సీజన్ ఆరో వారం నామినేషన్లు హై వోల్టేజ్ డ్రామాగా మారాయి. మంగళవారం ప్రసారమైన ఎపిసోడ్‌లో నామినేషన్ల కంటే కంటెస్టెంట్ల మధ్య ఘర్షణలే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా వైల్డ్ కార్డ్ ఎంట్రీలుగా వచ్చిన కొత్త కంటెస్టెంట్లు పాత కంటెస్టెంట్ల రిలేషన్లను టార్గెట్ చేస్తూ హౌస్ లో వాతావరణాన్ని వేడెక్కించారు. ఫైర్ బ్రాండ్‌గా హౌస్‌లోకి అడుగుపెట్టిన దివ్వెల మాధురీ, రెండో రోజే భరణి%-%దివ్యల మధ్య ఉన్న బంధాన్ని నిలదీసింది. "దివ్య తప్ప మరో ప్రపంచం కనిపించడం లేదా?" అంటూ ఆమె స్ట్రైట్‌గా ప్రశ్నించింది. మరోవైపు రమ్య మోక్ష కూడా డీమాన్ పవన్‌ని టార్గెట్ చేస్తూ, "నీ గేమ్ నువ్వే ఆడు, రీతూ నీతో మైండ్ గేమ్ ఆడుతోంది" అని సూచించింది. మాధురీ చేతికి నామినేషన్ బాల్ దొరకగా, ఆమె రీతూకి ఇచ్చింది. రీతూ భరణిని నామినేట్ చేస్తూ, "నువ్వు సపోర్ట్ చేస్తానని చెప్పి, కెప్టెన్సీ టాస్క్‌లో వెనక్కి తగ్గావు" అంటూ ఆరోపించింది. అలాగే దివ్యను కూడా కుకింగ్‌లో డిలే చేశావని కారణం చెబుతూ నామినేట్ చేసింది. మాధురీ భరణి నామినేషన్‌ను తిరస్కరించి, దివ్య నామినేషన్‌ను ఫైనల్ చేసింది. ఇక సంజనా రాము, భరణీలను నామినేట్ చేయడంతో హౌస్‌లో టెన్షన్ నెలకొంది. "బెట్ టాస్క్‌లో ఒక అమ్మాయిని నలుగురు అబ్బాయిలు లాగుతుంటే నువ్వు సంచాలక్‌గా ఏం చేశావు?" అంటూ భరణిని సంజనా ప్రశ్నించింది. దీనికి భరణి "ఇది గేమ్, ఇక్కడ అమ్మాయిలు, అబ్బాయిలు సమానమే" అంటూ కౌంటర్ ఇచ్చాడు. ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలాయి. తరువాత గౌరవ్ బాల్‌ని ఆయేషాకు ఇచ్చాడు. ఆమె సుమన్ శెట్టికి ఇచ్చింది. సుమన్ తనూజ, సంజనాలని నామినేట్ చేశాడు. "మాటలు మారుస్తావు, ఇక్కడో మాట, అక్కడో మాట చెబుతావు" అంటూ తనూజపై ఆరోపణలు చేశారు. దీనికి తనూజ కౌంటర్ ఇస్తూ "సుమన్ అసలు రూపం బయటపడింది" అంది. ఆయేషా కూడా తనూజను టార్గెట్ చేస్తూ, "ఇక్కడ బాండింగ్‌లు పెట్టుకోవడం కాదు, నీ గేమ్ ఆడు. ప్రతి దానికి ఏడవకు, గేమ్‌లో గట్స్ చూపించు" అంటూ గట్టిగా చెప్పింది. "మీరు నిజమైన నాన్న కూతుళ్లు కాదు కదా?" అంటూ హౌస్‌లో హీటు పెంచింది. చివరగా కెప్టెన్ కళ్యాణ్ ఒక్కరిని నామినేట్ చేసే అవకాశం పొందగా, ఆయన రాము రాథోడ్‌ను నామినేట్ చేశాడు.దీంతో ఆరో వారం నామినేషన్ లో సుమన్ శెట్టి, భరణి, తనూజ, దివ్య, రాము రాథోడ్, డీమాన్ పవన్ ఉన్నారు.

## శ్రీకమల్ కొత్త సినిమా కత్తిలాంటి కుర్రాడు



ప్రముఖ దర్శకుడు విజయ్ భాస్కర్ తనయుడు శ్రీకమల్ ప్రస్తుతం తెలుగులో హీరోగా నటిస్తున్నాడు. అతని తొలి చిత్రం 'జిలేబీ' 2023లో విడుదలైంది. విశేషం ఏమంటే... ఈ సినిమాను విజయ్ భాస్కరే డైరెక్ట్ చేశారు. జీవిత, రాజశేఖర్ కుమార్తె శివానీ ఇందులో హీరోయిన్. గుంటూరు రామకృష్ణ, అంజు అస్రాని ఈ సినిమా నిర్మించారు. ఇది మలయాళ చిత్రం 'అది కప్యారే కూటమణి' సినిమాకు రీమేక్. అయితే ఈ సినిమా విడుదల సమయంలో ఇక్కట్లు పడ్డారు నిర్మాతలు. తన కొడుకు నటించిన తొలి చిత్రం విడుదలకు సమస్యలు రావడంతో విజయ్ భాస్కర్ అతనితో రెండో సినిమా చేస్తూ దాన్ని ఆయనే నిర్మించారు. అదే 'ఉషా పరిణయం' . శ్రీకమల్ ఫస్ట్ మూవీ 'జిలేబీ' 2023 ఆగస్ట్ నెలాఖరులో విడుదలైతే, సరిగ్గా యేడాది తర్వాత అదే ఆగస్ట్ నెలలో 'ఉషా పరిణయం' మూవీ రిలీజ్ అయ్యింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ మూవీతో తన్వీ ఆకాంక్ష హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఈ సినిమాను తాము క్వాలిటీతో తీసినా... విడుదల సమయంలో అనుకోని సమస్యలు ఎదురయ్యాయని, వేరే సినిమాలతో పోటీ పడటం ఇష్టం లేక తాము తమ చిత్రాన్ని వాయిదా వేసుకుంటే... అదే రోజుకు మరో పది, పన్నెండు సినిమాలు వచ్చేయని దర్శక నిర్మాత విజయ భాస్కర్ తెలిపారు. 'ఉషాపరిణయం' మూవీ గురించి ఇటీవల ఆయన మాట్లాడుతూ, 'మా అబ్బాయి శ్రీకమల్ ను హీరోగా నిలబెట్టాలని, నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలని 'ఉషా పరిణయం' సినిమాను సొంతంగా తీశాం. దాని ద్వారా ఎంత నష్టపోయామనే విషయాన్ని పక్కన పెడితే... మా ప్రధాన లక్ష్యం ఏదైతే ఉందో దానిని ఒక మేరకు నెరవేర్చగలిగాం. ఆ సినిమా శ్రీకమల్ కు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. రాబోయే రోజుల్లో నటుడిగా అతను ఏమిటనేది ఎవరైనా బేరీజు వేసుకోవాలంటే ఆ సినిమా చూడొచ్చు. ఆ మేరకు మేం సక్సెస్ అయ్యాం' అని అన్నారు. ఇప్పుడు అదే ఉత్సాహంతో తన కుమారుడు శ్రీకమల్ తోనే 'కత్తిలాంటి కుర్రాడు' అనే సినిమాను తన దర్శకత్వంలోనే తీయబోతున్నట్టు కె. విజయ భాస్కర్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు.

## చిరుతో జత కట్టేందుకు వస్తున్న వెంకీ...!



టాలీవుడ్‌లో తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ మేళవించి ప్రేక్షకులను మెప్పించిన సూపర్‌హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ తో ఒక కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా వస్తుందన్న వార్తతోనే ఫ్యాన్స్ ఉత్సాహంలో మునిగిపోయారు. వెంకటేష్‌తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన అనిల్.. ఈసారి చిరుతో మరింత భారీ సక్సెస్ అందుకోవడం ఖాయమని మెగా అభిమానులు నమ్ముతున్నారు. ఇకపోతే ఫిలిం సర్కిల్స్‌లో ఈ సినిమా గురించి మరో సెన్సేషనల్ అప్డేట్ హల్‌చల్ చేస్తోంది. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన విక్టరీ వెంకటేష్, ఇప్పుడు చిరు సినిమాలోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ వార్త చాలా రోజులుగా చర్చనీయాంశమవుతున్నా.. వెంకటేష్ షూటింగ్‌లో పాల్గొనకపోవడంతో కొంత అనుమానం నెలకొంది. అయితే ఇప్పుడు ఆ సందేహాలన్నిటికీ చెక్ పెడుతూ వెంకటేష్ అక్టోబర్ 21 నుంచి మెగాస్టార్‌తో కలిసి షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్‌తో పాటు ఎమోషన్ కలబోసిన పాత్రలో వెంకటేష్ కనిపించబోతున్నారని మేకర్స్ చెబుతున్నారు. దీంతో చిరు, వెంకీ కాంబినేషన్ మళ్లీ తెరపై చూడబోతున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్‌గా ఉన్నారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు చిత్రం టాలీవుడ్‌లో సంక్రాంతి బరిలో భారీ సంచలనాన్ని సృష్టించబోతుందనే నమ్మకం పెరుగుతోంది

## చిరంజీవి సినిమాలో బంపర్ ఆఫర్ కొట్టేసిన కేరళ బ్యూటీ





'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కలయికలో రాబోతున్న కొత్త సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ చిత్రాన్ని నవంబర్ 5వ తేదీన పూజ కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు చిత్ర వర్గాలు వెల్లడించాయి.

పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో చిరంజీవి సరసన నటించే హీరోయిన్‌గా యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ ను ఎంపిక చేశారని సమాచారం. ఇప్పటికే ప్రభాస్ సరసన నటిస్తున్న మాళవిక, గతంలో 'తంగలాన్'లో విక్రమ్, మలయాళంలో మోహన్‌లాల్ వంటి సీనియర్ స్టార్లతో కలిసి పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు మెగాస్టార్‌తో జతకట్టే అవకాశం దక్కించుకుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ కన్నడ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుండగా, 'మిరాయ్' చిత్ర దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వర్తించను న్నారు. చిరంజీవి పుట్టినరోజున అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.ప్రస్తుతం చిరంజీవి వరుస సినిమాలతో

ఫుల్ జోష్ మీదున్నారు. ఇప్పటికే యంగ్ డైరెక్టర్ వసిష్ఠతో 'విశ్వంభర' చిత్రాన్ని పూర్తి చేయగా, మరోవైపు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో చేస్తున్న సినిమా చివరి దశ చిత్రీకరణలో ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తికాకముందే బాబీతో మరో సినిమాను మొదలుపెడు తుండటం ఆయన స్పీడ్‌కు అద్దం పడుతోంది.

## సాయిదుర్గా తేజ్ ..సంబరాల ఏటిగట్టు

### బర్త్‌డే విషెస్‌గా ఫస్ట్ గ్లింప్స్ విడుదల..

సాయిదుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ఎస్.వై.జి' (సంబరాల ఏటిగట్టు). ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్. కె.పి దర్శకత్వం వహిస్తున్నారు. సాయి దుర్గాతేజ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'అసుర సంధ్యవేళ మొదలైంది.. రాక్షసుల ఆగమనం..' అంటూ సాయి దుర్గాతేజ్ పవర్‌ఫుల్ డైలాగుతో ఆకట్టుకున్నారు. 'విరూపాక్ష' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత టాలీవుడ్ హీరో సాయిదుర్గతేజ్ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. ఈ సినిమాకు రోహిత్ కె.పి దర్శకత్వం వహిస్తుండగా.. ప్రైమ్ షో ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.సాయి ధరమ్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి అతడికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఫస్ట్ గ్లింప్స్‌ను వదిలారు. సాయి తేజ్ ఇందులో బాలీ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. 125కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఐశ్వర్యలక్ష్మీ కథానాయికగా నటిస్తుండగా. జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215